# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 9 మార్చి 2026 | సంపుటి: 22 | సంచిక: 162 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## విశ్వ విజేత భారత్

టీ20 ప్రపంచకప్ 2026 టైటిల్‌ను టీమ్‌ఇండియా సొంతం చేసుకుంది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. దీంతో మూడోసారి ట్రోఫీని దక్కించుకొని టీమ్‌ఇండియా చరిత్ర సృష్టించింది. మరే జట్టు కూడా మూడు టైటిళ్లను గెలుచుకోలేదు.

- నినాదం స్పోర్ట్స్



2

# విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు

**ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్: సీఎం**

**ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

మహిళా జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం

హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు

*ఉక్కు మహిళ సోనియా గాంధీ సంకల్పంతోనే తెలంగాణ వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రజాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు హాజరయ్యారు*




హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని చెప్పారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులకు సన్మానం చేశారు. మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోని ఏ పదవైనా మహిళలకు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, ఉక్కు మహిళ సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

**- హైదరాబాద్, మార్చి 8 (నినాదం)**

2

## లోక్‌భవన్‌లో గవర్నర్‌తో సీఎం భేటీ

మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్..



అత్యాధునిక హంగులతో

## శాసనమండలి

**నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్**

- రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం
- పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు
- ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ
- ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 8 (నినాదం):** తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి ...మిగతా 2లో



‘ఫ్యూచర్ రెడీ’ పోలీసింగ్‌లో

## రోల్ మోడల్ గా తెలంగాణ

**భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు ‘ట్రిపుల్ టీ’ వ్యూహం**

- నేరాల జరగకముందే అడ్డుకునేలా ‘ప్రెడిక్టివ్ పోలీసింగ్’కు ప్రాధాన్యం
- ‘తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్ 2026’లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మార్చి 8 (నినాదం):** ‘ఫ్యూచర్ రెడీ’ పోలీసింగ్‌లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలపాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ...మిగతా 2లో



భారత్ మాకు ముఖ్యమైన

## భాగస్వామి

**అందుకే రష్యా చమురు కొనుగోలుకు అనుమతి: ట్రంప్**

ఇరాన్ తో యుద్ధం తీవ్రమైన వేళ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు ఇటీవల భారత శుద్ధి కర్మాగారాలకు అమెరికా తాత్కాలిక మినహాయింపు ఇచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. - న్యూయార్క్ (నినాదం)

2



ఇరాన్‌కు మరిన్ని

## సర్‌ప్రైజ్‌లు ఇస్తాం

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌కు ముందుముందు మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఇస్తామని చెప్పారు. ప్రజలు ఆ దేశంలోని ప్రభుత్వాన్ని పడగొట్టే క్షణం దగ్గరలోనే ఉందని అన్నారు. - టెల్ అవీవ్ (నినాదం)

2



పొత్తుల రాజకీయం..

## విజయ్‌కు ఎన్డీయే ఆహ్వానం

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి అప్పడే మొదలైంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ కీలక వ్యాఖ్యలు చేసింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ... అన్నా డీఎంకే సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో చేరాలని బీజేపీ ఆహ్వానించింది. డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకే ఈ ప్రతిపాదన చేస్తున్నామని స్పష్టం చేసింది. - చెన్నై (నినాదం)

2



ఖమేనీ మృతికి మూల్యం

## చెల్లించుకోవాల్సిందే

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మృతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి డాక్టర్ అలీ లారిజాని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఖమేనీపై జరిగిన దాడికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. - టెహ్రాన్ (నినాదం)

2

పట్టడం బరువాయె...

## పట్టుకున్నా రారాయె..!

**భారీగా రేషన్ బియ్యం అక్రమ రవాణా**

- పట్టుకున్న స్టేట్ సివిల్ టాస్క్ ఫోర్స్
- రోజు దాటినా పట్టించుకోని లోకల్ టీమ్
- 130 క్వింటాళ్ల బియ్యం,వాహనం స్వాధీనం
- రాయికల్ ఠాణాకు అప్పగింత

**జగిత్యాల, మార్చి 8 (నినాదం):** చేతగాని కోతి గెంతలేక గోతిలో పడుకున్న చందంగా మారింది జగిత్యాల జిల్లా సివిల్ సప్లై శాఖ తీరు.తాము చేయాల్సిన పని అతిధి బృందం వచ్చి చేస్తే స్పందించి సహకరించాల్సింది పోయి మూగనోముతో మూలనకూర్చుంది.వ్యవస్థలోని లోపాలను ఎలాగైనా సరిచేయాలని సీఎం స్థాయి వ్యక్తి అన్నివిధాల సహకరించేందుకు శ్రీకారం చుడితే, అదే వ్యవస్థకు సంపూర్ణ బాధ్యులైన వీళ్లకు మాత్రం రవ్వంతైనా చలనం లేదనే దానికి ఈ ఘటన అద్దం పడుతోంది.




**పట్టింపులేని సరుకుగా పట్టివేత బియ్యం..!**

జిల్లాలోని రాయికల్ లో శనివారం రాత్రి సుమారు 11 ప్రాంతంలో స్టేట్ సివిల్ టాస్కు ఫోర్స్ బృందం రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఓ డీసీఎం వ్యానును పట్టుకున్నారు.ఆపై స్థానిక సివిల్ సప్లై బాధ్యులకు సమాచారమిచ్చి తరువాయి సుమారు 130 క్వింటాళ్ల బియ్యం,సదరు వాహనాన్ని స్థానిక ఠాణాకు అప్పగించారు. ఈ తనిఖీల్లో ఓ ఎస్సీ ప్రభాకర్, లక్ష్మారెడ్డి,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఇతర సిబ్బంధి పాల్గొన్నారు. కాగా శనివారం అప్పగించిన బియ్యాన్ని మరుసటి రోజు సాయంత్రం వరకు కూడా సంబంధిత శాఖ అధికారులెవరూ సందర్శించలేదట.పట్టుబడ్డ రైస్ క్వాంటిటీ ఎంత, అవి ఎవరివి,ఎక్కడినుండి ఎక్కడికి వెల్తున్నాయనే తదితర కనీస వివరాలు తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదని తెలిసింది. రాష్ట్ర కేంద్రం నుండి వచ్చి నిద్రాహారాలు మాని ఎంతో కష్టపడి స్టేట్ బృందం అక్రమాన్ని అడ్డుకుంటే స్థానికంగా ఉండి వాటిని పరిశీలించకపోవటం అత్యంత సోచనీయమని విషయం తెలిసిన పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును

## 20 నెలల్లో పూర్తి చేస్తాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

5



2

కన్న తండ్రే

## కాలయముడు

**పోషించలేక కుమార్తెల్ని చెరువులోకి తోసేసిన తండ్రి**

కామారెడ్డిలో అదృశ్యమైన ముగ్గురు చిన్నారుల మృతదేహాలు చెరువులో లభ్యం



దేశాన్ని, రాజ్యాంగాన్ని

## అవమానించిన బంగాల్ సర్కార్

**రాష్ట్రపతికి గౌరవం ఇవ్వడంలో మమత ప్రభుత్వం విఫలం**

**మండిపడ్డ ప్రధాని మోదీ**

2



ఎలాంటి ప్రోటోకాల్

## ఉల్లంఘన జరగలేదు

స్పష్టం చేసిన బంగాల్ సీఎం మమతా బెనర్జీ

**రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదని ఆరోపణ**

**మమత రాజీనామా చేయాలని బీజేపీ నేతల డిమాండ్**

# మహిళలదే నవ్యాంధ్ర భవిష్యత్తు

**ఉమెన్స్ డే వేళ మహిళలకు సీఎం చంద్రబాబు సహా మంత్రుల శుభాకాంక్షలు**

- 'సూపర్ సిక్స్' పథకాలతో మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- మహిళలను కించపరిచే మాటలు, సినిమాలపై పోరాడతానన్న నారా లోకేశ్



2

దేశంలో మహిళలకు

## భద్రత కరువు

**నారీశక్తి వట్టిమాటే... మోదీ, చంద్రబాబుపై షర్మిల ఫైర్**

# విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు



ఎక్కడ అవకాశం ఉన్నా, ఉన్నత పదవుల్లో మహిళలను నియమిస్తున్నామని, హైదరాబాద్ కలెక్టర్‌గా మహిళ బాధ్యత వహిస్తున్నారని, ఎస్ఐబీ అధిపతిగా మహిళను పెట్టామని, వెయ్యి బస్సులకు మహిళలు యజమానులుగా ఉన్నారని గుర్తు చేశారు. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే వారిగా స్వయం సహాయక బృందాలను తయారు చేశామని, తెలంగాణ మహిళలు తయారు చేస్తున్న వస్తువులను అమెజాన్‌లో పెట్టి ప్రపంచానికి అందిస్తున్నామని వివరించారు.

కష్టపడే వారికి గుర్తింపు ఉండదు : మహిళ ఆర్థిక శక్తి పెరిగినప్పుడే ఆ దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్న సీఎం, దేశంలో మహిళ శ్రమకు గుర్తింపు లేదని అన్నారు. దేశంలో కుల, జెండర్ వివక్ష ఉందని, అమెరికాలో కూడా వివక్ష ఉందని కానీ అక్కడ కష్టానికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇక్కడ మాత్రం కష్టపడే వారికి గుర్తింపు ఉండదని, మహిళల ఆర్థిక శక్తిని పెంచాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెంచే ప్రణాళికలను తయారు చేశామని పేర్కొన్నారు.

ఈ క్రమంలోనే హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ నగరంగా మార్చాలని రేవంత్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని కొనియాడారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని, హైదరాబాద్‌లోని డీజిల్ బస్సులను 2026 డిసెంబర్‌లోపు జిల్లాలకు తరలిస్తామని, హైదరాబాద్‌లో 100 శాతం ఈవీ బస్సులను తెస్తున్నామని అన్నారు. డిసెంబర్ 9లోపు డీజిల్ బస్సులు హైదరాబాద్‌లో ఉండవని, హైదరాబాద్‌లో ఏసీ ఈవీ బస్సులు తెస్తామని తెలిపారు. ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్ అని, కళాశాలకు వెళ్లే అమ్మాయిలకు ఈవీ స్కూటీలను ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు.

మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా? : హైదరాబాద్‌లో కాలుష్యం, దోమలు ఎక్కువగా ఉన్నాయంటున్నారని, మూసీని ప్రక్షాళన చేస్తామంటే అడ్డుపడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా? తొలగింపులు వద్దంటున్నారో స్పష్టత ఇవ్వాలని కోరారు. నష్ట పరిహారం ఇచ్చే బఫర్ జోన్‌లోని ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అనేది చట్టంలో ఉంది తాను మార్చలేనని, నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎవరూ మీతో ఉండరని, ఓట్ల కోసమే మీ దగ్గరకు వస్తున్నారని తెలిపారు.

గాంధీ విగ్రహం కట్టడానికి రూ.500 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గాంధీ విగ్రహానికి రూ.70 కోట్లే ఖర్చు అవుతుందని సీఎం చెప్పారు. గాంధీ విగ్రహం వద్ద విజ్ఞాన మందిరానికి రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో మహిళకు రక్షణ మాత్రమే కాదని, అవకాశాలు కూడా ఇస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో అవాస్తవాల ప్రచారంపై ఫిర్యాదులకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.



## లోక్‌భవన్‌లో గవర్నర్‌తో సీఎం భేటీ

### మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్..

**హైదరాబాద్, మార్చి 8 (నినాదం):**
మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ.. 2024, జులై 27న తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే తాజాగా పలు రాష్ట్రాల గవర్నర్లను కేంద్రం బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఇక జిష్ణుదేవ్ వర్మతో జరిగిన భేటీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

మరోవైపు బదిలీపై వెళ్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక తెలంగాణ గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. మరికొద్ది రోజుల్లో ఆయన రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆనంద్ బోస్.. తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని కేంద్రం నియమించింది. అయితే ఆకస్మాత్తుగా గవర్నర్ పదవికి రాజీనామా చేయడంపై ఆనంద్ బోస్ వివరణ ఇవ్వకపోవడం గమనార్హం. అదీకాక.. కేరళకు చెందిన ఆనంద్ బోస్.. తన ఓటును స్వరాష్ట్రం నుంచి పశ్చిమబెంగాల్ మార్చుకోవడం గమనార్హం. మరికొద్ది నెలల్లో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ.. గవర్నర్ పదవికి ఆనంద్ బోస్ రాజీనామా హాట్ టాపిక్‌గా మారింది.

## భారత్ మాకు ముఖ్యమైన భాగస్వామి

"భారత్ మాకు ముఖ్యమైన భాగస్వామి... అందుకే రష్యా ఆయిల్ కొనుగోలు విషయంలో 30 రోజుల పాటు వెసులుబాటు కల్పించాం" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. పశ్చిమ ఆసియా, గల్ఫ్ ప్రాంతాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ఆయిల్ మార్కెట్‌పై పడుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్ ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించారు.

అమెరికా ఆంక్షల కారణంగా సముద్రంలో నిలిచిపోయిన రష్యన్ క్రూడ్ ఆయిల్ షిప్‌మెంట్‌లను భారతీయ రిఫైనరీలు కొనుగోలు చేసేందుకు ఈ 30 రోజుల గడువు ఉపయోగపడుతుందని ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి సమీపంలో భద్రతా కారణాల రీత్యా ఆయిల్ సరఫరాకు అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉండటంతో, అంతర్జాతీయ మార్కెట్లో కొరత రాకుండా ఉండేందుకు ఈ తాత్కాలిక నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే, ఈ కొనుగోలు ద్వారా రష్యాకు కొత్తగా ఎలాంటి ఆర్థిక ప్రయోజనం ఉండదని ట్రంప్ తేల్చిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా, అమెరికాలోనూ ఆయిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, పరిస్థితి త్వరలోనే సర్దుబాటు అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

మరోవైపు అమెరికా ఇంధన శాఖ కార్యదర్శి క్రిస్ రైట్ మాట్లాడుతూ.. ఇది కేవలం స్వల్పకాలిక చర్య మాత్రమేనని, ప్రపంచ చమురు ధరలను స్థిరంగా ఉంచడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. రష్యాపై ఉన్న తమ ఆంక్షల విధానంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.

## ఇరాన్‌కు మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఇస్తాం

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌కు ముందుముందు మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఇస్తామని చెప్పారు. ప్రజలు ఆ దేశంలోని ప్రభుత్వాన్ని పడగొట్టే క్షణం దగ్గరలోనే ఉందని అన్నారు. ఈ దాడులతో తాము ఇరాన్‌ను విభజించడానికి ప్రయత్నించట్లేదని, నిరంకుశ పాలన నుంచి ఆ దేశానికి విముక్తి కలిగించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇరాన్ విషయంలో తమ ప్రణాళికలోని తదుపరి దశను త్వరలో చేరుకోబోతున్నామని నెతన్యాహు అన్నారు. తాము చేస్తున్న దాడులతో ఇప్పటికే కీలక నేతలను కోల్పోయి ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా నష్టపోయిందని చెప్పారు. ఆ దేశంలోని ప్రస్తుత పాలనను అస్థిరపచడానికి, ప్రభుత్వంలో మార్పులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అక్కడి పాలక వర్గాన్ని గద్దె దించడానికి ఇదే సరైన సమయమని అన్నారు. ఇరాన్ ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలే స్వయంగా పడగొట్టాలని, అప్పుడే ఇరాన్-ఇజ్రాయెల్‌లలో శాంతి నెలకొంటుందని పేర్కొన్నారు.

## విశ్వ విజేత భారత్

### టీ20 ప్రపంచ కప్ మనదే.. చరిత్ర సృష్టించిన టీమ్‌ఇండియా

ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ తర్వాత భారత్‌కు కప్ అందించిన సారథిగా సూర్య కుమార్ యాదవ్ నిలిచాడు. ఆతిథ్య జట్టు స్వదేశంలో ట్రోఫీ గెలవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. సంజు శాంసన్ (89), ఇషాన్ కిషన్ (54), అభిషేక్ శర్మ (52) హాఫ్ సెంచరీలు సాధించారు. అనంతరం లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. టిమ్ సీఫెర్ట్ (52) టాప్ స్కోరర్. మిచెల్ శాంట్నర్ (43) రాణించాడు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేశారు. భారత బౌలర్లు సమష్టిగా రాణించి కివీస్‌ను కట్టడి చేశారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 4, అక్షర్ పటేల్ 3.. హార్దిక్ పాండ్య, వరుణ్, అభిషేక్ తలో వికెట్ తీశారు.

## మహిళలదే నవ్యాంధ్ర భవిష్యత్తు

**అమరావతి, మార్చి (నినాదం):**
సమాజంలో మహిళల పాత్ర కేవలం ఇంటికే పరిమితం కాదు, నవ సమాజ నిర్మాణంలో వారు అద్భుతమైన మార్పునకు నాంది పలుకుతున్నారని కూటమి ప్రభుత్వం ఘనంగా చాటిచెప్పింది. మార్చి 8న 'అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని' పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, విద్యా-ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తదితరులు తెలుగింటి ఆడపడుచులకు, మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు. నాడు ఎన్టీఆర్ ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ఇస్తే, నేడు చంద్రబాబు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారని నేతలు ఉద్ఘాటించారు.

సీఎం చంద్రబాబు ఆకాంక్షలు, లక్ష్యాలు : మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు పలు కీలక విషయాలను వెల్లడించారు. మహిళా సాధికారత ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోందని, మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం-2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా కింద వితంతు పింఛన్లు వంటి



పథకాలను మహిళల కోసమే అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇటీవలే మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, అలాగే 993 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే లక్ష మంది మహిళలను మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దామని సీఎం తెలిపారు. మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించేందుకు కేంద్రంతో కలిసి ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టామని, మహిళల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చంద్రబాబు వివరించారు. మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా మహిళా మూర్తుల శక్తికి, సహనానికి వేనవేల వందనాలు తెలుపుతూ ఒక పోస్ట్ పెట్టారు. "అమ్మా! నీవు ఆకాశంలో సగం కాదమ్మా! నింగీ నేలా నీవేనమ్మా! ఈ సృష్టి మీది. మా జన్మ మీది. అమ్మమ్మ, నాన్నమ్మ, అక్కా, చెల్లి, భార్య, అత్త రూపంలో మనల్ని కంటికి రెప్పలా కాచే మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు. మహిళల్ని గౌరవించాలనే నైతిక విలువలను నా తల్లి ఉగ్గుపాలతోనే నేర్పింది. మా తాత తెలుగింటి ఆడపడుచులకు అన్నె ఆస్తి హక్కును ఇచ్చారు. నా తండ్రి మహిళా సాధికారతకు స్వయంశక్తి సంఘాలను ప్రారంభించారు. 'ఆడపిల్లలా ఏడవొద్దు, గాజులు తొడుక్కోలేదు, చీర-గాజులు పంపిస్తా' వంటి మాటలు ఎవరు మాట్లాడినా అది తప్పు అని నేను గట్టిగా చెబుతాను. సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని నేను పోరాడుతున్నాను. అన్ని రంగాల్లో దూసుకుపోతోన్న మహిళామూర్తుల శక్తికి నా వేనవేల వందనాలు." అంటూ పోస్ట్ చేశారు.

## దేశంలో మహిళలకు భద్రత కరువు

**అమరావతి, మార్చి (నినాదం):**
ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళల భద్రత, సంక్షేమం విషయంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆమె ఆరోపించారు. ఆకర్షణీయమైన పథకాలతో మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో మహిళలకు ఇచ్చిన మూడు హామీలను విస్మరించి నయవంచనకు పాల్పడిందని షర్మిల విమర్శించారు. 'మహాశక్తి' పథకం కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామని చెప్పి 1.80 లక్షల మందిని, 'తల్లికి వందనం' కింద 20 లక్షల మంది తల్లులను మోసం చేశారని ఆరోపించారు. వడ్డీ లేని రుణాల హామీతో 1.18 లక్షల డ్వాక్రా మహిళలను వంచించారని అన్నారు. ఇంటికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒకటి మాత్రమే ఇచ్చారని, ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచి వంటింటిపై భారం మోపారని మండిపడ్డారు.

కేంద్ర ప్రభుత్వంపై కూడా షర్మిల విమర్శలు చేశారు. దేశంలో గంటకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతుంటే 'నారీశక్తి వందన్' ఎక్కడుందని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం మహిళలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.

అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను విస్మరించి, వారిని అర్ధరాత్రి అరెస్టు చేయించి అవమానించారని దుయ్యబట్టారు. రెండేళ్ల పాలనలో కుటుంబాలపై రూ.15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపిన కూటమి ప్రభుత్వం, మహిళలను ఉద్ధరించామని చెప్పుకోవడానికి సిగ్గుపడాలని షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దివంగత వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు గ్యాస్ ధరల భారాన్ని ప్రభుత్వమే మోసేదని ఆమె గుర్తుచేశారు.

## పొత్తుల రాజకీయం.. విజయ్‌కు ఎన్డీయే ఆహ్వానం

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ కీలక వ్యాఖ్యలు చేసింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ... అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో చేరాలని బీజేపీ ఆహ్వానించింది. డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకే ఈ ప్రతిపాదన చేస్తున్నామని స్పష్టం చేసింది.

ఈ మేరకు తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆయన అన్నారు. శాంతిభద్రతల వైఫల్యం, నిత్యావసరాల ధరల పెరుగుదల, అవినీతి ఆరోపణల వంటి అంశాలతో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. ఈ వ్యతిరేకతను గమనించే డీఎంకే.. తన కూటమిని విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

ఇటీవల డీఎండీకేకు రాజ్యసభ సీటు కేటాయించడంపై డీఎంకే కూటమిలోని వీసీకే, వామపక్షాల వంటి పాత మిత్రపక్షాలు అసంతృప్తితో ఉన్నాయని ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో, డీఎంకేకు వ్యతిరేకంగా ఉన్న రాజకీయ శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. విపక్షాలు విడివిడిగా పోటీ చేస్తే అది అధికార పార్టీకే మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

డీఎంకేను అధికారంలోకి రాకుండా నిలువరించడమే విజయ్ లక్ష్యమైతే, ఆయన ఎన్డీయే కూటమిలో చేరడం ఉత్తమమని ప్రసాద్ సూచించారు. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు తమిళనాడులోని రాజకీయ పరిస్థితులను, గత ఎన్నికల సరళిని జాగ్రత్తగా అంచనా వేసుకోవాలని విజయ్‌కు హితవు పలికారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రానికి చాలా కీలకమని, డీఎంకేకు వ్యతిరేకంగా 'ఐక్య ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం' కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఖమేనీ మృతికి మూల్యం చెల్లించుకోవాల్సిందే

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మృతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి డాక్టర్ అలీ లారిజాని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఖమేనీపై జరిగిన దాడికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఖమేనీకి అత్యంత సన్నిహితుడైన లారిజాని.. సోషల్ మీడియా వేదికగా అమెరికా తీరుపై నిప్పులు చెరిగారు. ఎక్స్ వేదికగా స్పందించిన లారిజాని.. ట్రంప్‌ను తాము వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడుల్లో తమ నాయకుడితో పాటు అనేక మంది సామాన్య పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారని, ఇది సాధారణ విషయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు అమెరికా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు. మరోవైపు, యుద్ధ వాతావరణం నేపథ్యంలో అనేక మంది అమెరికా సైనికులను తాము బంధించి జైళ్లలో ఉంచామని లారిజాని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం ఆరుగురు సైనికులే చనిపోయారంటూ ట్రంప్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, వాస్తవానికి మృతుల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని ఆరోపించారు. భవిష్యత్తులో కల్పిత ప్రమాదాల పేరుతో ఈ మరణాలను అమెరికా బయటపెట్టే అవకాశం ఉందన్నారు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను బందీగా తీసుకెళ్లినట్లే, ఇరాన్‌లో కూడా యుద్ధాన్ని త్వరగా ముగించాలని అమెరికా భావించిందని, కానీ వారి ప్లాన్ బెడిసికొట్టిందని లారిజాని స్థానిక మీడియాతో పేర్కొన్నారు.

## 'ఫ్యూచర్ రెడీ' పోలీసింగ్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి**

పోలీసింగ్‌లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు 'ట్రిపుల్ టీ'(టెక్నాలజీ, ట్రస్ట్, టాలెంట్) వ్యూహంతో ముందుకెళ్తున్నామన్నారు. ఆదివారం ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో పోలీస్ ఉన్నతాధికారులకు 'తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్ 2026' పేరిట నిర్వహించిన ప్రత్యేక కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఒకప్పుడు పోలీసింగ్ అంటే కేవలం శాంతి భద్రతల పరిరక్షణ మాత్రమే, ఇప్పుడు డేటా సెక్యూరిటీ, డిజిటల్ ట్రస్ట్ గా రూపాంతరం చెందిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా క్రైం కూడా భౌతిక సరిహద్దులను దాటి డిజిటల్ రూపంలోకి విస్తరించిందన్నారు. డీప్‌ఫేక్ వీడియోలు, వాయిస్ క్లోనింగ్, ఆటోమేటెడ్ ఫిషింగ్ స్కామ్‌లు పోలీసులకు పెను సవాల్‌గా మారాయన్నారు. ప్రస్తుతం నేరగాళ్లకు ఆయుధాలతో పనిలేదని, స్మార్ట్ ఫోన్, డేటా, డిజిటల్ ఐడెంటిటీస్ తో నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఒక్క 2024లో దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రూ.22,845 కోట్లు కొల్లగొట్టారని, అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 206 శాతం ఎక్కువన్నారు. సైబర్ బాధితుల్లో నిరక్షరాస్యుల కంటే అక్షరాస్యులే అధికంగా ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ప్రొఫెషనలిజం, ఆపరేషనల్ రెడీనెస్, లీడర్‌షిప్, ఇన్నోవేషన్, కొలాబరేషన్ , ఎథిక్స్ తో కూడిన ఫ్యూచర్ రెడీ పోలీసింగ్ ఆవశ్యకమన్నారు. ఇప్పటికే టెక్నాలజీ ఎనేబుల్ పోలీసింగ్ లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో డేటా అనలిటిక్స్, ఏఐ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సాయంతో నేరాల జరగకముందే అడ్డుకునే 'ప్రెడిక్టివ్ పోలీసింగ్'కు పెద్దపీట వేస్తామన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. ప్రజల నమ్మకాన్ని చూరగొన్నప్పుడే అసలైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. నక్సలిజంపై పోరాటంలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు స్మరించుకున్నారు. వారి త్యాగం వృథా కాలేదన్నారు. కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్, రిటైర్డ్ డీజీపీలు హెచ్ జే దొర, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కన్న తండ్రే కాలయముడు

**కామారెడ్డి, మార్చి (నినాదం):**
కామారెడ్డి పట్టణంలో హృదయవిదారక ఘటన వెలుగుచూసింది. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రే ఆ బిడ్డల పాలిట కాలయముడిగా మారాడు. అభంశుభం తెలియని ముగ్గురు పిల్లలను బావిలోకి తోసేశాడు. ఈ ఘటనలో ముగ్గురు పిల్లలు మృతి చెందారు. ఒక్కసారిగా ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆర్థిక ఇబ్బందులతో పిల్లలను పోషించలేకే తండ్రి ఇలా చేసినట్లుగా ఏఎస్పీ చైతన్య రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు నిందితుడుని అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణంలో ఆర్బీనగర్‌కు చెందిన ఇస్మాయిల్, షబీనా దంపతులకు షిఫత్(8), ఆయత్(7), మరియం(5) కుమార్తెలు. అతడు పొట్టకూటికోసం ఆటో నడిపిస్తుండగా, భార్య కూలీనాలీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఇస్మాయిల్ భార్య షబీనా పనికి వెళ్లి ఇంటికి తిరిగివచ్చేలోగా పిల్లలు కనిపించలేదు. పిల్లలు ఎక్కడున్నారని భర్తను ప్రశ్నించగా దోశ తినిపించి ఇంటికి పంపించానని వివరించాడు. ఎంత వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో కంగారుపడ్డ ఆమె ఏం చేయాలో దిక్కుతోచక శనివారం మధ్యాహ్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కామారెడ్డి సబ్‌డివిజన్ ఏఎస్పీ చైతన్యరెడ్డితో పాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరహరి, రామన్‌ల ఆధ్వర్యంలో 3 బృందాలు ఏర్పాటయ్యాయి. విచారణలో భాగంగా ఇస్మాయిల్‌ను పోలీసులు ప్రశ్నించడంతో తాను పిల్లలకు దోశ తినిపించేందుకు హోటల్‌కు తీసుకెళ్లానని చెప్పాడు. అనంతరం ఆటో గిరాకీ రావడంతో వారిని ఇంటికి వెళ్లమని చెప్పి తాను వెళ్లిపోయినట్లు తెలిపాడు. సీసీ కెమెరా ఫుటేజీకి, ఇస్మాయిల్ సమాధానాలకు పొంతన లేకపోవడంతో పోలీసులు మరోసారి అతడిని తమదైన శైలిలో ప్రశ్నించారు. దాంతో తానే పిల్లలను పెద్దచెరువులోకి తోసేశానని చెప్పాడు. ముందుగా రెండో కుమార్తెను నీటిలోకి తోసేశానని, తర్వాత మూడో కుమార్తెను, చివరగా పెద్ద కుమార్తెను నీటిలోకి నెట్టానని నిందితుడు వివరించాడు. చిన్నారులు చనిపోయారని నిర్ధారించుకోడానికి అరగంట పాటు అక్కడే ఉన్నట్లుగా నిందితుడు తెలిపాడు. కుటుంబానికి రూ.5 లక్షలకుపైగా అప్పుల భారం ఉండడంతోనే పిల్లలను చంపానని, తానూ ఆత్మహత్య చేసుకుందామనుకున్నానని వివరించాడు. విచారిస్తున్న సమయంలో నిందితుడు పోలీసుల్ని ఘటనా స్థలానికి తీసుకెళ్లడంతో ఓ కుమార్తెకు సంబంధించిన హిజాబ్ లభ్యమైంది. దీంతో పోలీసులు ఫైర్ సిబ్బందితో పాటు గజ ఈతగాళ్లను రప్పించి గాలించగా ముగ్గురు చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి. తనకు అప్పు ఉందని, అందుకే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుందామనుకున్నట్లు నిందితుడు తెలిపాడు. కానీ ఆయన భార్య మాత్రం తనకే

## దేశాన్ని, రాజ్యాంగాన్ని అవమానించిన బంగాల్ సర్కార్

**న్యూఢిల్లీ, మార్చి 8 (నినాదం):**
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పందించారు. దిల్లీలోని పలు ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందు బంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రపతిని తీవ్రంగా అవమానించిందని ఆరోపించారు. ఒక్క ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని మండిపడ్డారు. గిరిజన సమాజానికి చెందిన ముఖ్యమైన కార్యక్రమాన్ని టీఎంసీ బహిష్కరించిందని అన్నారు. రాష్ట్రపతికి గౌరవం ఇవ్వడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. సంతాల్ గిరిజన సమాజానికి ఆ వేడుక ఎంతో ప్రాధాన్యం కలిగినదని, రాష్ట్రపతి ముర్ము కూడా గిరిజన సమాజం నుంచే వచ్చిన నాయకురాలని గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమం పట్ల ఆమెకు ప్రత్యేక శ్రద్ధ ఉందని తెలిపారు. "దేశం అంతా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో, రాష్ట్రపతికి తగిన గౌరవం ఇవ్వకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇది కేవలం ఒక వ్యక్తికి జరిగిన అవమానం మాత్రమే కాదు, దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు జరిగిన అవమానం" అని ప్రధాని అన్నారు.

ఇక మహిళా సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లక్షపతి దీదీ కార్యక్రమాన్ని ప్రధాని ప్రస్తావించారు. కొన్ని సంవత్సరాల క్రితం మూడు కోట్ల మహిళలను లక్షపతి దీదీలుగా తీర్చిదిద్దుతామని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అప్పట్లో చాలామంది దీనిని రాజకీయ హామీగా తీసుకున్నారని, అయితే ఇప్పుడు ఆ లక్ష్యాన్ని సాధించామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా మూడు కోట్లకు పైగా మహిళలు లక్షపతి దీదీలుగా ఎదిగారని మోదీ తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడుతున్నారని పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అపారమని, సమాజాన్ని ముందుకు నడిపించడంలో వారు కీలక శక్తిగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలు దేశానికి కొత్త శక్తిని అందిస్తూ అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ అభివృద్ధిపై కూడా ప్రధాని మాట్లాడారు. ఏడాది క్రితం దిల్లీ ప్రజలు కొత్త ఆశలు, సంకల్పంతో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పటి నిర్ణయం ఫలితంగా రాజధానిలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు.

### ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదు

**కోల్‌కతా, మార్చి 8 (నినాదం):**
బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన వివాదం రాజకీయంగా మరింత వేడెక్కింది. రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో ఏమైనా లోపాలు ఉంటే వాటికి ప్రైవేట్ నిర్వాహకులు, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు. అయితే పర్యటనలో అవమానం జరిగిందని ఆరోపిస్తూ బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘన లేదన్న మమత కోల్‌కతాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడిన మమతా బెనర్జీ, రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని చెప్పారు. దేశంలో రాష్ట్రపతి పదవికి, రాజ్యాంగానికి తాము ఎప్పుడూ గౌరవం ఇస్తామని తెలిపారు. అలాగే కార్యక్రమానికి సంబంధించిన అన్ని వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయలేదని ఆమె ఆరోపించారు. ప్రైవేట్ నిర్వాహకులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో చెత్త సమస్య, గ్రీన్ రూమ్ లోపాలు, మహిళల కోసం సరైన టాయిలెట్లు లేకపోవడం వంటి సమస్యలు ఉంటే వాటికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించదని స్పష్టం చేశారు.

## అత్యాధునిక హంగులతో శాసనమండలి

**మొదటి పేజీ తరువాయి**

రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి.నిజాం కాలం నాటి ఇండో-సార్సెనిక్ వాస్తుశైలిలో నిర్మితమైన ఈ భవనంలో గతంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ, ఆ తర్వాత ఉమ్మడి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగేవి. 2014 రాష్ట్ర విభజన తర్వాత దీనిని ఏపీ అసెంబ్లీకి కేటాయించారు. అయితే ఏపీ అసెంబ్లీ అమరావతికి తరలివెళ్లడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండూ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో రూ.30 కోట్లతో 18 నెలల పాటు ఈ పనులు సాగాయి. ఇందులో అధునాతన డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. సీఎం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోసం ప్రత్యేక ఛాంబర్లు, మీడియా హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనం పార్లమెంట్ తరహాలో ఎంతో అద్భుతంగా ఉందని, సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించామని మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జూబ్లీహాల్‌లో మండలి సమావేశాలు జరుగుతుండగా, ఇకపై ఆ హాల్‌ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అలాగే ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం కొత్త సెంట్రల్ హాల్ నిర్మించే యోచనలో కూడా ప్రభుత్వం ఉంది.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT : KUSHIGUDA
O.S NO 123 OF 2026

Between:
Kotipoyina Janaka Bai
And
Thasildar and others

To.
All concerned
....Defendant No.2

Take notice that the plaintiff had filed the above suit against the defendants for and the HON'BLE COURT was pleased to order publication for defendant No.2 i.e. All concerned to declare the plaintiff that is Kotipoyina Janaka Bai and another as the Legal Heir of late Ananda Rangam Pillai. Hence, if anyone has any objections are required to appear before theHON'BLE COURT at 10:30AM on 23.3.2026 either personally or through your authorized counsel for submitting your claim or otherwise the matter will be adjudication your absence as per law

. Hence, this notice

(BY ORDER OF THE COURT)
J.B.KAVITHA
Advocate

# స్వచ్ఛ సర్కిల్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**ప్రభుత్వ ప్రగతి కార్యక్రమాల్లో కీసర సర్కిల్ ముందంజ**

**కీసర డిప్యూటీ కమిషనర్ వసంత**



**జవహర్‌నగర్, మార్చి 8 (నినాదం):** స్వచ్ఛ సర్కిల్ అభివృద్ధియే ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ ప్రగతి కార్యక్రమాల్లో కీసర సర్కిల్ ముందు వరసలో నిలబడుతుందని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ పరిధిలో వివిధ కాలనీలలో లోకల్ స్టేక్ హోల్డర్లతో ఆదివారం స్వచ్ఛ సాతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల



కార్యక్రమం లో స్వచ్ఛతకు పెద్దపీట వేస్తున్నామని ముఖ్యంగా డ్రైనేజీ మరుగునీటి వ్యవస్థ కాలనీలో కూరుకుపోయిన చెత్తను స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేసి కీసర సర్కిల్





ఇతర సర్కిల్ లకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మూడవ రోజు అయిన ఆదివారం సర్కిల్ పరిధిలోని సాయి శ్రీ రెసిడెన్సి, దమ్మాయిగూడ ,ఉప్పరపల్లి, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్, నందమూరి నగర్ ,జవహర్ నగర్, జ్యోతిరావు కాలనీ, అంబేద్కర్ నగర్, శివ శివాని కాలనీ, దేవరయంజాల్, షామీర్పేట డివిజన్, ఎస్వీఎస్ హాస్పిటల్ రోడ్, తూముకుంట తదితర ప్రదేశాల్లో జివిపి పాయింట్స్ వద్ద లోకల్ స్టేక్ హోల్డర్స్ తో స్వచ్ఛ సాతి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.
ఆయా ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను మునిసిపల్ సిబ్బందిచే శుభ్రపరిచి, ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

IKF Home Finance

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఈక్వినాక్స్ బై ఫీనిక్స్-టవర్ 3, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ - 500081

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) నిబంధనల క్రింద,

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు చట్టం క్రింద మరియు రూల్ 3 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ మరియు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా దిగువ రుణగ్రహీతలను కోరారు. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు(లు) నిరాకరిస్తున్నారని దిగువ సంతకందారు కచ్చితముగా విశ్వసించారు. అందువలన రూల్స్ ప్రకారం నోటీసు సేవను అతికించడం మరియు ప్రచురించడం ద్వారా ప్రభావితము అవుతున్నారు. డిమాండ్ నోటీసు(లు) లోని అంశాలు దిగువ ఇవ్వబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/ల పేర్లు మరియు చిరునామాలు | రుణం మొత్తం | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | ఆస్తి / సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.(లు): LNLB00718-190000799 & LNLB00618-190000721 **1. శ్రీమతి జ్ఞాన ప్రసూనాంబ, 2. శ్రీ హేమంత్‌పాణి కుమార్ బోచ** క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఫ్లాట్ నం. 405, అభిషేక్ టవర్స్, బాలానగర్, హాల్ గేట్ నెం. 1 ఎదురుగా, బాలానగర్, హైదరాబాద్ - 500042. **మరియు క్ర.సం. 1 కొరకు:** హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్, హోయిట్ బిల్డింగ్, హైటెక్ సిటీ 2, సర్వే నెం. 34, 35, 38, మాదాపూర్, సైబర్ సిటీ, గోల్కొండ ఎస్.ఓ, హైదరాబాద్, తెలంగాణ, (ఇండియా)-500008 **మరియు క్ర.సం. 1 & 2 కొరకు:** డోర్ నెం. 41-4-27/1, న్యూ Asst నెం. 235281, ఓల్డ్ Asst, ఎం. వార్డ్ Bi, 34, R. వార్డు నెం. 10, మెట్ల బజార్, కృష్ణ లంక, విఎంసి, కృష్ణ జిల్లా, ఏపి-500037. | Rs. 21,70,000/- | 26.02.2026 26.02.2026 నాటికి రూ. 21,42,330.84/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల నలభై రెండు వేల మూడు వందల ముప్పై మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) | **ఐటం నెం. 1:** కృష్ణా జిల్లా, విజయవాడ పటమట సబ్-రిజిస్ట్రార్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ పట్టణం, కృష్ణలంక, మెట్ల బజార్, మున్సిపల్ వార్డు నెం. 34, రెవెన్యూ వార్డ్ నెం. 10, బ్లాక్ నెం. 8 వద్ద ఎన్‌టిఎస్ నెం. 311/2 విస్తీర్ణంలో 811.11 చ.గ.ల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** బి. నాంచారమ్మ మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** బి.నాగభూషణం ఆస్తి, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** ఎన్.సీతారావమ్మ ఆస్తి. |

రుణగ్రహీతలు డిమాండ్ నోటీసు(లు) కు కట్టుబడి ఉండాలని మరియు దీనిలో మరియు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రచురణ తేదీ నుండి వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు ఖర్చులతో కలిపి చెల్లింపు జరిగే తేదీ వరకు చెల్లించాలని ఇందుమూలంగా సూచించబడుతున్నారు. IKF హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఒక సెక్యూర్డ్ క్రెడిటర్ అని మరియు రుణగ్రహీతలు పొందిన రుణ సౌకర్యం అనేది స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణం అని రుణగ్రహీతలు గమనించవచ్చు. నిర్దీత సమయంలోపు రుణగ్రహీతలు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడంలో విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా లేదా చట్టం మరియు దాని కింద ఉన్న నియమాల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని ఉపయోగించి బదిలీ చేయడంతో సహా కానీ పరిమితం కాకుండా స్వాధీనం చేసుకునే హక్కును కలిగి ఉంటారు. సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సెక్యూర్డ్ ఆస్తులను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంటాడు. సెక్యూర్డ్ ఆస్తులను అమ్మిన తర్వాత, తనఖా పెట్టిన ఆస్తుల విలువ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే, మిగిలిన బకాయిలను తిరిగి పొందడానికి సెక్యూర్డ్ క్రెడిటర్ ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కును కూడా కలిగి ఉంటాడు. ఈ పరిహారం ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13(8) మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద రుణగ్రహీతలు గమనించాల్సిందిగా సూచించడమనది. సదరు రుణగ్రహీతలు సెక్యూర్డ్ క్రెడిటర్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(లు)ను డిస్పోజ్ చేయడం లేదా వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సెక్యూర్డ్ ఆస్తి(లు) బదిలీ చేయకుండా నిరోధించబడ్డారు / నిషేధించబడ్డారు మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం ఆ చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారుడి వద్ద అందుబాటులో ఉంది మరియు రుణగ్రహీతలు కోరుకుంటే, సాధారణ కార్యాలయ సమయాల్లో ఏదైనా పని రోజులలో దిగువ సంతకందారుడి నుండి దానిని తీసుకోవచ్చు.

ప్రదేశము : కృష్ణ, ఆంధ్రప్రదేశ్
తేది : 26.02.2026

సం/- అధీకృత అధికారి
IKF హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

## చిన్నపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో..

# ఉచిత వైద్య శిబిరం

**నరసింహులగూడెంలో చిన్నారులకు ఉచిత పరీక్షలు..!**



**పాలేరు, మార్చి 08( నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలను గుర్తించి సమయానికి చికిత్స అందించాలనే ఉద్దేశంతో శ్రీనివాస చిన్నపిల్లల హాస్పిటల్ వైద్యులు మండవ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామానికి చెందిన చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో చిన్నపిల్లల వైద్యులు పిల్లలను పరిశీలించి జలుబు, దగ్గు, జ్వరం, పోషకాహార లోపం వంటి సమస్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మండవ శ్రీనివాస్ మాట్లాడుతూ...చిన్నపిల్లలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా కూసుమంచి లో ఉన్న శ్రీనివాస చిన్నపిల్లల హాస్పిటల్‌కు వచ్చి చూపించుకోవాలని తల్లిదండ్రులను కోరారు. సమయానికి చికిత్స తీసుకుంటే పిల్లలు త్వరగా కోలుకుంటారని తెలిపారు.చిన్నపిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిశుభ్రత పాటించడం, పోషకాహారం అందించడం చాలా అవసరమని సూచించారు.ప్రతి ఆదివారం ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించిన హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించాలని స్థానికులు కోరారు.

## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హైదరాబాద్‌లో జ్ఞానగని పురస్కారం



**పాలేరు, మార్చి 08( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఆదివారం రోజున జ్ఞానగని పురస్కారం లభించింది.హైదరాబాదులోని చిక్కడపల్లి లోగల త్యాగరాయగాన సభలో కళా వెంకట దీక్షితులు వేదికలో నవభారత్ కళాక్షేత్రం వారు ఈ అవార్డును ఇవ్వడం జరిగింది. ప్రముఖ పారిశ్రామికవేత్త చిల్లా రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా ఈ యొక్క అవార్డును గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకోవడం జరిగింది. దివ్యమూర్తి యొక్క జ్ఞానాన్ని చూసి జ్ఞానగని పురస్కారం అందజేస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ యొక్క పురస్కారాన్ని సంస్థ సభ్యులు గుగ్గిళ్ళ దివ్యమూర్తికి అందజేశారు. తదనంతరం గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ప్రముఖులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ జ్ఞానగని అవార్డు రావడం మరియు సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 68 అవార్డులు వచ్చాయని 123 వేదికల మీద సన్మానాలు జరిగాయని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ రంజిత్ కుమార్, పెరిక రాజు, దొడ్డా వెంకటలక్ష్మి, పావని, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సన్మానం, స్వయం ఉపాధికి ప్రోత్సాహం



**అశ్వాపురం, మార్చి 8(నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన మహిళలను పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముందుగా గ్రామానికి చెందిన పగడాల వెంకటరెడ్డి మహిళలను ఉద్దేశించి పాడిన లి"కార్యేషు దాసి -- కరణేషు మంత్రి"లి అనే గీతం సభికులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు తండ్రి, సోదరుడు, భర్త, కుమారుడు వంటి పురుషుల సహకారం ఎంతో అవసరమని, మహిళల అభివృద్ధికి అందరూ తోడ్పడాలని సూచించారు.అనంతరం మొండికుంట రాజీవ్ సెంటర్‌లో బైక్ మెకానిక్ చల్లంగి రాము మాతృమూర్తి చల్లంగి మంగమ్మ ఏర్పాటు చేసిన "మణికంఠ చెరకు రసం స్టాల్"ను సర్పంచ్ మర్రి సంధ్య ప్రారంభించారు. మహిళా దినోత్సవం రోజున మంగమ్మ స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసిన చెరకు రసం స్టాల్ ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడతారని, మంగమ్మ చేసిన ఈ ప్రయత్నం మరెందరో మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, , ఆశా వర్కర్ కృష్ణవేణి, పారిశుధ్య కార్మికురాలు సౌందర్య, గ్రామ పెద్దలు కాసర బాద శ్రీనివాస్, మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, పాటి ప్రకాష్ రెడ్డి, వెంగళ భిక్షం రెడ్డి, గ్రామస్తులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రంగంలో మహిళల పాత్ర అమూల్యమైనది







**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**మల్కాజిగిరి, మార్చి 8(నినాదం):** మహిళల గొప్పతనాన్ని కొనియాడుతూ క్యారేషు దాసి, కరుణేషు మంత్రి, భోజేషు మాత అంటూ కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళ పాత్ర అమూల్యమైనదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రి లో డిఎం హెచ్ఓ ఉమ గౌరీ, డాక్టర్ లు, ఆశ వర్కర్స్ తో కలిసి హెచ్ పి ఓ వ్యాక్సినేషన్ ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. మల్కాజిగిరి గిరి రైల్వే స్టేషన్ సమీపంలో కిట్టు, జేఏసీ వెంకన్న, వినాయక్ నగర్, జె కె కాలనీ లోనీ ముద్దం సంపత్ యాదవ్ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు, మహిళకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. నేరేడ్ మెట్ డివిజన్ రేణుక నగర్ బంగారు మైసమ్మ దేవాలయం సమీపంలో చిందం శ్రీనివాస్ రావు, శివ గౌడ్ ల సమక్షంలో మహిళా దినోత్సవ వేడుకలకు భాగంగా కేక్ కటింగ్ నిర్వహించి, మహిళలకు చీరల పంపిణీ, బహుమతుల ప్రదానం చేశారు. మహిళలందరికీ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు అద్భుతమైన , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
అలాగే ఆశా వర్కర్లు, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు , ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, పారిశుద్ధ్య కార్మికులు మరియు సమాజంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్లు, టీచర్లు తదితరులను ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితంలో ఇద్దరు మహిళలు ఎంతో ప్రభావం చూపారని, అందులో ఒకరు తన తల్లి అరుంధతి, మరొకరు తన సతీమణి మమతా రెడ్డి అని, తన తల్లికి ఇచ్చిన మాట ప్రకారం అరుంధతి హాస్పిటల్ స్థాపించి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రపంచంలోనే క్యాష్ కౌంటర్ లేని ఆసుపత్రిగా అరుంధతి హాస్పిటల్ నిలిచిందని చెప్పారు. అలాగే తన సతీమణి మమతా రెడ్డి రాజకీయంగా, వ్యాపార పరంగా తనకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ ముందుకు నడిపిస్తున్నారన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు సమాజంలో ఆణిముత్యాల్లా వెలుగొందుతారని పేర్కొంటూ ఝాన్సీ లక్ష్మీబాయి, మదర్ తెరిసా, సావిత్రిబాయి పూలే, ఇందిరా గాంధీ వంటి మహిళలను స్మరించుకుంటూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు జగదీష్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, డోలి రమేష్, ఢిల్లీ పరమేశ్, లక్ష్మణ్ యాదవ్, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, సురేష్, బాలకృష్ణ, వినీత్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు ఘన సన్మానం





**పాలేరు, మార్చి 08( నినాదం):** మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యల కోసం ప్రజలు ఇబ్బంది పడుతుంటే బాధపడుతున్న ఏ చిన్న సమస్య నా దగ్గరకు వచ్చినపుడు ఆ సమస్యను తీర్చుకోగలిగా సహాయం అందించిన ఇప్పుడు ఏం జరుగుతుందో మీరే ఆలోచించుకోవాలి ఇప్పటికైనా ప్రజల అవసరం ఉంది అంటే తప్పకుండా సహాయం అందిస్తా ఇప్పుడు ఎప్పుడూ కూడా సాయం అందిస్తూనే ఉంటా. పాలేరు నియోజకవర్గ ప్రజలకు కూసుమంచి మండల కేంద్రంలోని సి.ఎస్.ఐ ఇమ్మానుయేల్ చర్చి నందు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ఆదివారం ఘన సన్మానం చేశారు. ఆయనకు ఇమ్మానియేల్ చర్చి సంఘస్తులు పుష్ప గుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. ఆయనకు పూలు చల్లుతూ చర్చిలోకి తీసుకువెళ్లారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని సంఘస్తులు ఆయనను పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ పాలేరు ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో చర్చి ఎక్స్టెన్షన్ బలిపీఠ నిర్మాణం కోసం రూ. 5 లక్షలు వితరణగా ఇచ్చారని దాంతో బలిపీఠం నిర్మించి, టైల్స్ వేసి,చర్చి చుట్టూ బండలు వేసి సుందరంగా చేసామన్నారు. అలాగే కందాళ గల ఇచ్చిన రూ.5 లక్షల్లో కూసుమంచి పాస్ట్రేట్ చర్చిలు పాత కూసుమంచి చర్చి ప్రహారిగోడ నిర్మాణానికి రూ.90 వేలు ఇచ్చామన్నారు. ఇమ్మానియేల్ చర్చికి రూ.3 లక్షలు ఖర్చు చేశామన్నారు. గట్టు సింగారం చర్చికి రేకుల నిర్మాణం కోసం రూ.60 వేలు, ఉర్లుగొండ చర్చికి ప్రహరీ కూడా నిర్మాణానికి రూ.30 వేలు ,నాయకన్ గూడెం చర్చికి విద్యుత్ ఉపకరణాలు, వైరింగ్ బోర్డుల కోసం రూ.20 వేలు ఖర్చు చేశామన్నారు. మొత్తం రూ.5 లక్షలతో కూసుమంచి ఫాస్ట్రేట్ లోని ఐదు చర్చిలను సుందరీకరించా మన్నారు. దీనికి కారణం కందాళ ఉపేందర్ రెడ్డి కావడం గర్వకారణంగా ఉందన్నారు.మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కోదాడ గ్రూప్ చైర్మన్ రెవరెండ్ రమేష్ ,కూసు మంచి పాస్ట్రేట్ చైర్మన్ శ్రీనివాస్, సంఘ పెద్దలు కూసుమంచి బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శి వేముల వీరయ్య, ఎండి ఆసీపాషా, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంట గ్రామపంచాయతీలో

# డీపీఓ పర్యటన

**పారిశుద్ధ్య నిర్వహణపై సూచనలు**



**అశ్వాపురం, మార్చి 8(నినాదం):** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీని ఆదివారం జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ సందర్శించారు. గ్రామపంచాయతీలోని డంపింగ్ షెడ్‌లో ఉన్న వ్యర్థాలను పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరుగా సేకరించి తడి చెత్తతో వర్మి కంపోస్ట్ తయారు చేసి మొక్కలకు వినియోగించాలని సర్పంచ్ మర్రి సంధ్యకు సూచించారు.ఈ సందర్భంగా పాత్రికేయుడు మేడవరపు సుధీర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా బకాయి ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి సంధ్య, ఎంపీడీవో ముత్యాలరావు, వార్డు సభ్యులు రామిడి శంభారెడ్డి, మూతి రమణి, రామగిరి శశిరేఖ, కొల్లు మంగమ్మతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా శక్తి సమాజానికి ఆధారం

**• ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 08, (నినాదం):** సంగారెడ్డి పట్టణం రాజంపేట శివాలయంలో బ్రాహ్మణ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం, రాజకీయం వంటి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జలంధర్ రావు, బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై చలో హైదరాబాద్

**• విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల మహాధర్నాకు పిలుపు**



**వికారాబాద్, మార్చి 8(నినాదం):** రాష్ట్ర విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సుమారు 23 వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మార్చి 10వ తేదీన హైదరాబాద్‌లో టీజిపి డి సీ ఎల్ సెక్రటేరియట్ కార్యాలయం ముందు నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని వికారాబాద్ డివిజన్ నాయకులు పిలుపునిచ్చారు. ప్రధాన డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయని వారు తెలిపారు. ఆర్టిజన్ కార్మికులందరికీ వెంటనే ఎ పి ఎస్ ఈ బి రూల్స్ వర్తింపజేయాలని విద్యా అర్హతల ఆధారంగా సత్వరమే కన్వర్షన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. బ్రిటీష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్లను రద్దు చేసి అందరికి ఒకే రకమైన సర్వీస్ నిబంధనలు అమలు చేయాలని అన్నారు. తెలంగాణ ఇంక్రిమెంట్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలి. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా హెచ్-82 యూనియన్ నాయకులు జెమీల్, జైపాల్ రెడ్డి, నర్సింలు, వెంకటయ్య కోరారు. గత 20 ఏళ్లుగా సేవలందిస్తున్నా పదోన్న తులు కల్పించకుండా మేనేజ్‌మెంట్ శ్రమదోపిడీకి పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ట్రేడ్ సంఘాలు టీవీఏఈ జేఏసీగా ఏర్పడి చేస్తున్న ఈ పోరాటంలో కార్మికులందరూ భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు





**అమీన్‌పూర్ (పటాన్చెరు), మార్చి 8 (నినాదం):** పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్‌లో విద్యుత్‌నగర్ మసీదు వద్ద మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బాధ్యుడు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా కార్యక్రమానికి విచ్చేసి మైనారిటీ సోదరులతో మాట్లాడి రంజాన్ మాస శు భాకాంక్షలు తెలిపారు. మత సామరస్యాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు, విద్యుత్‌నగర్ కాలనీ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రాజ్‌భవన్ల చుట్టూ రాజకీయ ఉచ్చు!

## సమాఖ్య స్ఫూర్తిని బలితీస్తున్న కేంద్రం గర్వం!

**భారత ప్రజాస్వామ్య సౌధం మూడు ప్రధాన స్తంభాలపై నిలబడి ఉంటుంది. ఆ సౌధానికి రక్షణ కవచంలా, కేంద్ర రాష్ట్రాల మధ్య వారధిలా నిలవాల్సిన గవర్నర్ పదవి నేడు కేంద్ర ప్రభుత్వం చేతిలో ఒక రాజకీయ కొరడాగా మారింది. రాజ్యాంగ రూప కర్తలు గవర్నర్‌ను ఒక నిష్పాక్షిక మార్గదర్శిగా, రాష్ట్ర ప్రథమ పౌరుడిగా భావిస్తే, నేటి పాలకులు ఆ పదవిని తమ రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించే ఒక అస్త్రంగా మార్చేశారు.**

ఎడిటోరియల్

కేంద్రం తన రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించ డానికి, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కాలరాయ డానికి రాజ్ భవన్లను వాడుకోవడం ప్రజాస్వా మ్యానికే ఒక చీకటి అధ్యాయం. వ్యవస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా అధికారాన్ని నిలబె ట్టుకోవాలని చూడటం కేవలం రాజ్యాంగ ఉల్లంఘనే కాదు, అది కోట్లాది మంది ప్రజల తీర్పును అవమానించడమే.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 155 ప్రకారం గవర్నర్ నియామకం జరిగే తీరులోనే అసలు లోపం దాగి ఉంది. కేంద్ర మంత్రిమండలి కను సన్నల్లో జరిగే ఈ నియామ కాలు, రాజ్ భవన్లలో 'కేంద్ర ఏజెంట్ల'ను కూర్చోబెడుతు న్నాయి. రాజకీయాల నుండి విరమించిన వారికి, ఎన్నికల్లో ప్రజల తిరస్కరణకు గురైన వారికి ఈ పదవులను 'పునరా వాస బహుమతులు'గా పంచిపె డుతున్నారు. ఇలా రాజకీయ రంగు పులుముకున్న వ్యక్తులు రాజ్ భవన్ లో అడుగుపెట్టిన తర్వాత కూడా తమ పార్టీ జెండాను మనసులో మోస్తూనే ఉన్నారు. ఆర్టికల్ 163 ప్రకారం గవర్నర్ రాష్ట్ర మంత్రి మండలి సలహా మేరకు నడుచు కోవాలి. కానీ, నేడు గవర్నర్లు తామే అసలైన పాలకులుగా భావిస్తూ, ఆర్టికల్ 200 కింద ఉన్న విచక్షణాధికారాన్ని అడ్డుపెట్టుకుని శాసన వ్యవస్థను బందీ చేస్తున్నారు. ప్రజల అవసరాల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను నెలల తరబడి తొక్కిపెట్టడం ద్వారా వారు కేవలం ఫైళ్లను ఆపడం లేదు, ఆ రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల ఆకాంక్షలను సమాధి చేస్తున్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి తెలుగు రాష్ట్రాల్లో గతంలో జరిగిన పరిణామాలు వ్యవస్థల పతనానికి ప్రత్యక్ష సాక్ష్యాలు. తెలంగా ణలో గతంలో ఉన్న గవర్నర్ మరియు అప్పటి ప్రభుత్వానికి మధ్య జరిగిన ఘర్షణలు కేవలం ప్రోటోకాల్ వివాదాలు కావు, అవి రెండు వ్యవస్థల మధ్య జరిగిన యుద్ధం. గవర్నర్లు రాష్ట్ర పర్యటనల పేరుతో రాజకీయ ప్రసంగాలు చేయడం, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా వ్యవహరించడం ద్వారా సమాంతర పాలన సాగిస్తున్నారు. ఇది సమాఖ్య వ్యవస్థ మూలాలనే కదిలిస్తోంది. కేంద్రం తన అధికా రాన్ని ప్రదర్శించడానికి గవర్నర్లను 'సూపర్‌వై జర్లు'గా మార్చేయడం వల్ల రాష్ట్రాల స్వయంప్ర తిపత్తి ప్రశ్నార్థకమవుతోంది. సుప్రీంకోర్టు షంషేర్ సింగ్ కేసులో మరియు నబమ్ రేబియా కేసులో గవర్నర్ పాత్రను స్పష్టంగా నిర్వచించినా, కేంద్రం ఆ తీర్పులను బేఖాతరు చేస్తోంది. ఇటీవల తెలంగాణ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు గవర్నర్ల తీరుపై ఒక ఘాటైన హెచ్చరిక లాంటివి. బిల్లులను "వీలైనంత త్వరగా" పరి ష్కరించాలని కోర్టు చెప్పాల్సి రావడం అంటేనే వ్యవస్థ ఎంతగా భ్రష్టు పట్టిందో అర్థం చేసుకో వచ్చు.

వ్యవస్థను కాపాడటం అంటే కేవలం చట్టాలను పుస్తకాల్లో ఉంచడం కాదు, ఆ చట్టాల ఆత్మను గౌరవించడం. కేంద్ర ప్రభుత్వం తన అణచివేత ధోరణిని వీడి, రాష్ట్రాలను భాగస్వాములుగా చూడాలి. గవర్నర్ నియామక ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు రాకపోతే భవిష్యత్తులో ఈ పదవిపై ప్రజలకు నమ్మకం పూర్తిగా పోతుంది. ఒక నిష్పాక్షిక కమిటీ ద్వారా, రాజకీయ వాసన లేని మేధావులను మాత్రమే గవర్నర్లుగా నియమించాలి. అలాగే బిల్లుల ఆమోదంపై ఖచ్చితమైన కాలపరిమితి విధించాలి. పదవి ముగిసిన తర్వాత కూడా వారు మళ్లీ రాజకీయాల్లోకి రాకుండా కఠిన మైన నిషేధం ఉండాలి. అప్పుడే వారు భవిష్యత్తు పదవుల కోసం కేంద్రానికి మోకరి ల్లకుండా నిష్పాక్షికంగా వ్యవహరిస్తారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు, కానీ వ్యవస్థలు శాశ్వతంగా ఉండాలి. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడం అంటే ప్రజాస్వామ్య ఆత్మను చంపడమే.

చివరగా, రాజ్ భవన్లు రాజకీయ అఖారాలుగా మారకుండా, రాజ్యాంగ రక్షణ కవచాలుగా నిలవాలి. కేంద్రం తన గర్వాన్ని పక్కన పెట్టి రాష్ట్రాల హక్కులను గౌరవించినప్పుడే దేశం బలంగా ఉంటుంది. రాజ్యాంగ నైతికతను తుంగలో తొక్కి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే నిర్ణయాలు తీసుకుంటే అది దేశ సమగ్రతకే ముప్పు. వ్యవస్థను నిర్వీర్యం చేయడం ఆపి, దానిని బలోపేతం చేసే దిశగా అడుగులు పడాలి. అప్పుడే భారత రాజ్యాంగం తన లక్ష్యాన్ని చేరుకుంటుంది. ప్రజల తీర్పును, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని గౌరవించడమే నిజమైన దేశభక్తి. ప్రభుత్వం ఏదైనా, రాజ్యాంగమే సుప్రీం అని నమ్మినప్పుడే ఈ వ్యవస్థకు పట్టిన రాజకీయ గ్రహం వీడుతుంది. వ్యవస్థను కాపాడటం కోసం ప్రతి ప్రజాస్వామ్య వాది గొంతు ఎత్తాల్సిన సమయం ఆసన్న మైంది. లేదంటే రాజ్ భవన్లు ప్రజాస్వామ్యానికి సమాధి రాళ్లుగా మారే ప్రమాదం ఉంది.

వెంకగారి భూమయ్య
సీనియర్
జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



# భారత గణిత శాస్త్ర పరిశోధనా పితామహుడు గణేష్ ప్రసాద్

## మార్చి 9... గణేష్ ప్రసాద్ వర్ధంతి



గణితశాస్త్రాన్ని, ప్రాచీన కాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. ప్రాచీన కాలంలో ... క్రీ.పూ. 4లో పాణిని నుండి మొదలుకొని పింగళుడు, వరాహ మిహిరుడు, ఆర్యభట్టు, యతి వృషభుడు, బ్రహ్మ గుప్తుడు, మొదటి భాస్కరుడు, శ్రీధరుడు, మహా వీరుడు, పావులూరి మల్లన, ఆచార్య హేమచం ద్రుడు, భాస్కరా చార్యుడు, వరకు అలాగే మధ్య యుగంలో ...నారాయణ పండితు డు, మాధవుడు, పరమే శ్వరుడు, నీలకంఠ సోమయాజి, మహేంద్ర సూరి, శంకర వారియార్, రఘునాథ శిరోమణి, జ్యేష్ట దేవుడు, అచ్యుత పిషరటి, మునీశ్వరుడు, కమలా కరుడు, జగన్నాథ సామ్రాట్ తదితరులు; ఆధునిక యుగం సంబంధిత 1800లలో...రామచంద్ర లాల్, శ్రీనివాస రామానుజన్, ఎ.ఎ. కృష్ణస్వామి అయ్యంగార్, గణేష్ ప్రసాద్, తదితరులు గణిత శాస్త్ర అభివృద్ధికి విశేష కృషి చేసి తర్వాతి శాస్త్రవే త్తలకు మార్గదర్శ కులు అయినారు. అలా గణిత శాస్త్ర వివిధ అంశాలపై పరిశోధనలు చేసి భారత దేశ గణిత శాస్త్ర పరిశోధనా పితా మహునిగా పేరెన్నిక గన్నాడు గణేష్ ప్రసాద్.

గణేష్ ప్రసాద్ (1876 – 1935) భారతీయ గణిత శాస్త్రవేత్త. ఆయన పొటెన్షియల్ సిద్ధాంతం, వాస్తవ చరరాశుల ప్రమేయాలు, ఫోరియర్ శ్రేణులు, ఉపరితల సిద్ధాంతం అనే గణిత విభాగా లలో ప్రత్యేకత పరిశోధనలు చేసిన మేధావి. ఆయన కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం, గొట్టిజెన్ విశ్వ విద్యాలయం లలో శిక్షణ పొందా డు. భారత దేశానికి తిరిగి వచ్చి దేశంలో గణిత పరి శోధనల సంస్కృతిని అభివృద్ధి చేసాడు. భారత దేశంలోని గణిత శాస్త్రజ్ఞులు గణేష్ ప్రసాద్ ను "భారత దేశ గణిత శాస్త్ర పరిశోధనా పితా మహుడు"గా కొనియాడారు. ఆయన భారత దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక విద్య అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కనవరచి అందుకు కృషి సల్పాడు.

గణేష్ ప్రసాద్ 1876 నవంబరు 15 న ఉత్తర ప్రదేశ్ లోని బాలియాలో శ్రీవాస్తవ కాయస్థ కుటుంబం లో జన్మించాడు. అక్కడే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన ప్రారంభ విద్యను అభ్య సించాడు.1891లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. అలహా బాద్‌లోని ముయిర్ సెంట్రల్ కాలేజీలో చదువు కున్నాడు, 1895లో గణితంలో ఫస్ట్ క్లాస్ ఆనర్‌లతో బీ ఏ డిగ్రీ పూర్తి చేశాడు. అలహాబాద్, కలకత్తా యూని వర్శిటీలలో డీ ఎస్సీ, ఎం ఏ డిగ్రీ తీసుకుని, తర్వాత అలహా బాద్ నందలి కాయస్థ పాఠశాలలో విద్యా బోధనకు శ్రీకారం చుట్టా డు. అలహాబాదు లోని "మూయిర్ సెంట్రల్ కాలేజీ"లో కూడా విద్యా భోధన గావించాడు. తర్వాత ఉన్నత విద్య, పరిశోధనల కోసం కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయానికి వెళ్లాడు. కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం లో ఆయనకు ఇ.డబ్ల్యూ.హాబ్‌సన్, ఆండ్రూ పోర్సైథ్ వంటి గొప్ప గణీత శాస్త్రవేత్తలలో కలసి పనిచేసే అవ కాశం లభించింది. తర్వాత గొటిజెన్ ప్రాంతానికి వెళ్ళి ప్రముఖ శాస్త్ర వేత్తలైన ఆర్నాల్డ్ సోమర్ ఫీల్డ్, డెవిడ్ హిల్బర్ట్, జార్జి కాంటర్ వంటి వారితో కలసి పని చేసే అవకాశం కలిగింది. గొటిజన్ లో ప్రసాద్ "ఆన్ ద కాన్స్టిట్యూషన్ ఆఫ్ మేటర్ అండ్ ద అనలైటిక్ థీరీస్ ఆఫ్ హీట్" పై పరిశో ధనా పత్రాన్ని ప్రచురించాడు.

ఐదు సంవత్సరాలు విదేశాలలో గడిపిన అనంతరం , ప్రసాద్ 1904లో భారత దేశానికి తిరిగి రాగానే అలహాబాద్ లోని ముయిర్ సెంట్రల్ కాలేజీలో గణితశాస్త్ర అదనపు ప్రొఫెసర్‌గా నియమితు డయ్యాడు. అప్పటి బనారస్‌లోని క్వీన్స్ కాలేజీలో గణిత శాస్త్ర విభా గాధిపతి సుధార్కర్ ద్వివేది పదవీ విరమణ చేయడంతో డాక్టర్ ప్రసాద్ అక్కడికి పంప బడ్డాడు. అక్కడ గణితశాస్త్ర అధ్యాపకుడు ఆయన ఒక్కడే కావడంతో నాలుగు డిగ్రీ తరగతులకు ఆయనే బోధించాల్సి వచ్చింది.

1917లో బనారస్ హిందూ విశ్వ విద్యాల యంలో గణితశాస్త్ర ప్రొఫెసర్‌గా ; సెంట్రల్ హిందూ కళాశాల, బనారస్ గౌరవ ప్రిన్సి పాల్‌గా పనిచేశాడు. అక్కడ గణిత శాస్త్ర బోధనను సమూలంగా పునర్వ్యవస్థీ కరించాడు. 1923లో కలకత్తాకు ఆహ్వానించ బడి, గణిత శాస్త్ర ప్రొఫెసర్ గా. విధులు నిర్వర్తించాడు. 1935 మార్చి 9న ఆయన మరణించే వరకు ఈ పదవిలో కొనసాగాడు.

1924 లో గణేష్ ప్రసాద్ కలకత్తా గణిత సంఘానికి అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు. ఇండియన్ అసోషి యేషన్ ఫర్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ సైన్స్ కు ఉపాధ్యక్షు లుగా ఎన్నికైనాడు. ఆయన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ప్రస్తుతం ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ) వ్యవస్థాపక సభ్యుడు. ఆగ్రా యూనివ ర్సిటీ స్థాపకుల్లో ఆయన కూడా ఒకరు. ఆయన 11 పుస్తకాలను రచించారు. గణిత శాస్త్రంలో 50 పరిశోధనా పత్రాలను వ్రాసాడు. వివిధ విషయా లపై పనిచేశాడు. ఇందులో థియరీ ఆఫ్ పొటెన్షియ ల్స్, థియరీ ఆఫ్ ఫంక్షన్స్ ఆఫ్ ఎ రియల్ వేరియబుల్, ఫోరియర్ సిరీస్, థియరీ ఆఫ్ సర్ఫేస్ మొదలైనవి ఉన్నాయి. ఆయన విద్యా ర్థులలో దివంగత డాక్టర్ ఎ ఎన్ సింగ్, డాక్టర్ గోరఖ్ ప్రసాద్, డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డాక్టర్ బి ఎన్ ప్రసాద్, డాక్టర్ ఎన్ జి శబ్దే, డాక్టర్ ఆర్ డి మిశ్రా వంటి వారు ఉన్నారు.

డా. ప్రసాద్ హిందీ అంటే చాలా ఇష్టపడేవాడు. యూనివర్శిటీ క్లాసులలో హిందీని ఒక సబ్జెక్ట్‌గా పరిచయం చేయడంలో ఆయన కృషి మరిచి పోలేనిది. "పంతొమ్మి దవ శతాబ్దానికి చెందిన కొంత మంది గొప్ప గణిత శాస్త్రజ్ఞులు" అనే పేరుతో ఆయన తన పుస్తకం లోని మొదటి వాల్యూమ్‌ను హిందీలోకి అనువదించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

# 99 రోజుల 'షార్ట్ టర్మ్' ప్లాన్.. వ్యవస్థ ప్రక్షాళనకా? ఎన్నికల వ్యూహానికా?

## అట్టడుగున అర్హుడు.. అధికార పీఠంపై అనర్హుడు!




తెలంగాణ రాజకీయ యవనికపై మరో భారీ ప్రయోగా నికి తెరలేచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" పేరుతో 99 రోజుల సుదీర్ఘ కార్యాచరణను ప్రకటించింది. జూన్ 12 వరకు సాగే ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు చేర వేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతోంది. అయితే, క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవాలు, జిల్లా కలెక్టర్ల పనితీరు, గత ప్రభుత్వాల అనుభవాలను బేరీజు వేస్తే.. ఇది నిజంగా పేదవాడి భవిష్యత్తును మారుస్తుందా? లేక కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తెరపైకి తెచ్చిన ఒక 'డ్రామా'గా మిగిలిపోతుందా? అన్న సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి.

**కలెక్టర్ల కర్తవ్యం..ప్రజల కోసమా? ప్రభుత్వ కోసమా?**

సచివాలయంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు చాలా ఘాటైన ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్లే ప్రభుత్వానికి కళ్లు, చెవులు అని, వారు క్షేత్రస్థాయిలో పర్యటించకపోతే ప్రజల కష్టాలు అర్థం కావని పేర్కొన్నారు. ఇది వినడానికి చాలా బాగున్నప్ప టికీ, ఆచరణలో మాత్రం కలెక్టర్ల తీరు ఎప్పుడూ ప్రశ్నా ర్థకంగానే ఉంటోంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, జిల్లా యంత్రాంగం ఆ పార్టీ అజెండాను అమలు చేసే యంత్రంలా మారి పోతోందనే విమర్శ ఉంది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయిం పులు, రేషన్ కార్డుల మంజూరు వంటి విషయాల్లో రాజకీయ జోక్యం పరాకాష్టకు చేరుతోంది. కలెక్టర్ల వద్ద వేలాది ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతుంటే, ప్రభుత్వం చెప్పే 'ప్రజా పాలన' ఎవరి కోసం? అన్నది సామాన్యుడి ప్రశ్న. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని కలెక్టర్ల వద్ద కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు ఉన్నాయి. కానీ, వాటిని పరిష్కరించాల్సిన కలెక్టర్లు అధికార ప్రభుత్వానికి ముగ్గు చూపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇందిరమ్మ ఇళ్లు ...అనర్హుల ఉత్సాహం.. అర్హుల కన్నీళ్లు!**

గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అనేది దశాబ్దాలుగా ఒక పెద్ద స్కామ్‌లా మారుతోంది. నిజమైన పేదవాడు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్న వారు దరఖాస్తు పట్టుకుని అధికారుల చుట్టూ తిరుగుతుంటే, రాజకీయ పలుకుబడి ఉన్నవారు, ఇప్పటికే పక్కా ఇళ్లు ఉన్నవారే మళ్లీ లబ్ధిదారు లుగా ఎంపికవుతున్నారు. కలెక్టర్ల టేబుళ్ల మీద ఫిర్యాదులు గుట్టలుగా పడి ఉన్నా, అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి అధికా రులు మౌనం వహిస్తున్నారు. అర్హులైన పేదలకు పథకాలు అందకపో వడమే ప్రభుత్వాలపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడానికి ప్రధాన కారణం. గతంలో అనేక ప్రభుత్వాలు ఈ అన్యాయం వల్లే కుప్పకూ లాయి. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదే బాటలో నడిస్తే, 'ప్రజా పాలన' అనే మాటకు అర్థమే ఉండదు. ఎంపిక ప్రక్రియలో పారదర్శ కత లేకపోతే, ఈ 99 రోజుల ప్రణాళిక కేవలం అనర్హులకు పట్టాభి షేకం చేసినట్లవుతుంది.

**హరీశ్ రావు విమర్శలు.. కాలయాపన క్రియేటివిటీ?**

ప్రతిపక్ష నేత హరీశ్ రావు ఈ 99 రోజుల ప్రణాళికను ఒక 'సినిమా డ్రామా'గా కొట్టిపారేయడంలో కొంత వాస్తవం లేకపోలేదు. "రెండు సంవత్సరాల కాలంలో చేయలేని పనిని కేవలం 90 రోజుల్లో ఎలా పూర్తి చేస్తారు?" అన్న ఆయన ప్రశ్న ప్రజాస్వామ్యవాదులను ఆలోచిం పజేస్తోంది. ధరణి సమస్యలు, భూసేకరణ, ఇసుక మాఫియా వంటి జటిలమైన సమస్యలను మూడు నెలల్లో పరిష్కరించడం సాధ్యమేనా? ఒకవైపు ఖజానా ఖాళీగా ఉందని చెబుతూ, మరోవైపు ఇన్ని పథకా లకు నిధులు ఎలా సమకూరుస్తారు? అధికారులకు, ప్రజాప్రతినిధు లకు శిక్షణ ఇస్తే సరిపోదు, క్షేత్రస్థాయిలో ప్రతి పైసా అర్హుడికే చెందేలా చూసే పారదర్శకత కావాలి. ప్రతిపక్షాల విమర్శలను కేవలం రాజకీయంగా చూడకుండా, అందులోని లోపాలను సరిది ద్దుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**ప్రభుత్వ యంత్రాంగంపై అసంతృప్తి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కొందరు కలెక్టర్ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. "ఆషామాషీగా ఐఏఎస్ కాలేరు" అని ఆయన అన్న మాట అధికారుల నిర్లక్ష్యాన్ని వేలెత్తి చూపుతోంది. ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లోకి తీసు కెళ్లడంలో వైఫల్యం చెందితే, ఆ నష్టం కేవలం ప్రభుత్వానికే కాదు, యావత్ రాష్ట్ర ప్రజలకు జరుగుతుంది. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కలెక్టర్లు ఉదాసీనంగా ఉండటం వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. 99 రోజుల ఈ ప్రణాళికలోనైనా అధికారులు తమ పాత పద్ధతు లను మార్చుకోకపోతే, ఈ విప్లవాత్మక మార్పు కేవలం కాగి తాలకే పరిమితం అవుతుంది. అధికారులు ప్రజా సేవకు లుగా కాకుండా, అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది.

**సామాన్యుడి ఆశ.. వ్యవస్థలో లోపాలు**

రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అక్కడ మధ్యాహ్న భోజనం నాణ్యతపై కలెక్టర్లే స్వయంగా పర్యవే క్షించాలని సీఎం చెప్పడం మంచిదే. కానీ, కేవలం ఒక రోజు కలెక్టర్ వెళ్లి భోజనం చేసినంత మాత్రాన వ్యవస్థ మారిపోదు. నిరంతర నిఘా, అవినీతిరహిత పాలన ఉన్నప్పుడే మార్పు సాధ్యం. ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో జరిగే అక్రమాలు, రేషన్ కార్డుల ఏరివేతలో జరిగే రాజకీయ వివక్ష సామాన్యుడిని నిరాశకు గురిచేస్తున్నాయి. పేదవాడికి కావాల్సింది అద్భుతమైన ప్రకటనలు కాదు, ఆకలి తీర్చే రేషన్ కార్డు, తల దాచుకోవడానికి ఒక ఇల్లు, పిల్లల చదువుకు భరోసా. కానీ, క్షేత్రస్థాయిలో ఈ విజ్ఞప్తులు అధికారుల చెవికి చేరడం లేదు.

**మార్పు ఎక్కడ మొదలవ్వాలి?**

ఏ ప్రభుత్వం వచ్చినా, ఎన్ని కొత్త పథకాలు ప్రవేశపెట్టినా వాటి విజయం కేవలం ఆచరణపైనే ఆధారపడి ఉంటుంది. 99 రోజుల ప్రణాళిక అనేది కేవలం ఎన్నికల ముందు ఇచ్చే ఒక 'బూస్ట్' లా కాకుండా, పరిపాలనలో శాశ్వత సంస్కరణలకు నాంది కావాలి. కలెక్టర్లు కేవలం అధికార పార్టీకి 'ముగ్గు' చూపడం ఆపి, రాజ్యాంగం పట్ల, ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలి. లేకపోతే విపక్షాలు విమ ర్శిస్తున్నట్లుగా ఇది మరో విఫల ప్రయోగంగా, కాలయాపన తంతుగా మిగిలిపోతుంది. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే, ముందుగా ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల్లో జరుగుతున్న 'అనర్హుల పండగ'ను అరికట్టాలి. అప్పుడే తెలంగాణ రాష్ట్రం 'రైజింగ్ విజన్' దిశగా అడుగులు వేస్తుంది. అసలైన పేదవాడి గడపకు సంక్షేమం చేరిన రోజే 'ప్రజా పాలన'కు అసలైన సార్థకత.

వెంకగారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

# "ఆంధ్రా కార్ల్ మార్క్స్" అన్నపరెడ్డి

## మార్చి 9... అన్నపరెడ్డి వర్ధంతి

**కష్టాలు, కన్నీళ్ల మధ్య గడిపిన బాల్యం ఆయనది. కుల వివక్షతో కలిచి వేయబడ్డ సున్నిత మనసు ఆయనది. తండ్రి నిర్లక్ష్యానికి గురై, బడికెళ్లాల్సిన వయసులో గొడ్లను కాయడానికే పరి మితమై, ఒక బాలుని సగం విరిగిన పలక ముక్క పొంది, పాఠశాలలో అడుగుపెట్టిన ఆయన ఆ తర్వాత కాలంలో విద్యా ధికుడై మనస్తతత్వ శాస్త్రంపై, బౌద్ధధమ్మంపై ఎన్నో ప్రామా ణికమైన గ్రంథాలు విరచించిన ప్రతిభా శాలిగా నిలిచారు. ఎంతో మందికి విజ్ఞానపు వెలుగులు అందించారు. పదహారేళ్ల సుదీర్ఘకాలం మిసిమి పత్రికకు సంపాదకునిగా పని చేశారు. ఒక మనో విజ్ఞాన శాస్త్ర వేత్తగా, సామాజిక శాస్త్రవేత్తగా, విశ్లేషకునిగా, బౌద్ధ తత్వవేత్తగా, సాహిత్య విమర్శ కునిగా, భాషా శాస్త్రవేత్తగా, అనువాద కునిగా, సంపాదకునిగా... లోతైన అంతర దృష్టినీ, పాండిత్యాన్నీ కలిగిన వ్యక్తిగా పేరెన్నిక గన్నారు. ఆయనే "ఆంధ్రా కార్ల్ మార్క్స్" గా గుర్తింపును పొందిన అన్నపరెడ్డి.**

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా తూములూరు గ్రామంలో అన్న పరెడ్డి తన అమ్మమ్మ గారింట్లో 1933, ఫిబ్రవరి 22న పుట్టారు. తల్లి గోవిందమ్మ, తండ్రి అప్పిరెడ్డి. అన్నపరెడ్డి ఏడాది బిడ్డగా ఉన్నప్పుడే అతని తల్లిని ఆత్మ కూరులో ఉన్న తన ఇంటి నుంచి తండ్రి వెళ్లగొట్టాడు. దాంతో ఆమె నిస్సహాయస్థితిలో అన్నపరెడ్డిని చంక నెత్తుకుని పుట్టిల్లు చేరి, తల్లీ తండ్రీ తానై, అన్నపరెడ్డిని పెంచింది.

నిరుపేద కుటుంబం రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితి. ఎన్నోరకాల ఈసడింపుల మధ్య బాల్యం సాగింది. నాలుగైదేళ్ల వయసులోనే గొడ్లకాపరిగా జీవితం మొదలైంది. నెలకు రెండు రూపాయలొచ్చే గొడ్లకాపరి పనిలో అన్నపరెడ్డి ఉండి పోవడంతో అతని చదువు గురించి ఎవరూ పట్టించు కోలేదు.

రోజుకు ఒక అణా (రూపాయిలో 16వ వంతు)కి కూలీకి వెళ్లే మా అమ్మ, ఒక కాణీ (రూపాయిలో 64వ వంతు) పెట్టి పలక కొని బడికి పంపలేక పోయింది. ఆమె నిరక్షరి కావటంతో నన్ను బడికి పంపాలనే ఆలోచనా ఆమెకు పొడమలేదు. పక్కింటి పిల్లవాని పెద్ద పలక పగిలి రెండు చెక్కలైతే... ఒక చెక్క నాకిచ్చి వాడు నన్నా బడికి వాడు నన్ను ఆ బడికి తీకు పోయిన సంఘటన జీవితంలో మరిచి పోలేనేదని ఒక సందర్భంలో పేర్కొన్నారు. సమాజంలో కుల, మతాలు అంటే ఏమిటో తెలియని రోజుల్లోనే చిన్ననాడే అన్న పరెడ్డికి కుల వివక్ష ఎదురైంది.

ఎప్పుడూఎవరి జీవితమూ పూల బాట కాదు. అలాగని ముళ్లబాటా కాదు అని ఆయన నమ్మేవారు. బాల్యం నుంచీ ఎదురైన ఎన్నో జీవి తానుభవాలు అన్నపరెడ్డిలో ఆలోచనా వికాసానికి పునాదులు వేశాయి. అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రముఖ రచయిత, తత్త్వవేత్త, అధ్యాపకుడు, సంపాదకుడు, బౌద్ధమతావలంబి. ఫ్రాయిడ్‌ను తెలుగు చేసిన వాడిగా, 'మిసిమి' సంపాదకుడిగా, బౌద్ధ రచనల మీద విశేష కృషి చేసి తన పేరునే అన్నపరెడ్డి బుద్ధ ఘోషు డుగా మార్చుకున్న 'కళారత్న', 'బౌద్ధరత్న', 'సద్ధర్మ మహోపా ధ్యాయ' అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి. అయన 1933, ఫిబ్రవరి 22వ తేదీ మహాశివ రాత్రి నాడు, గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం తూము లూరు గ్రామంలో జన్మించారు. విద్యాభ్యాసం కొల్లిపర హైస్కూల్లో, గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయం వాల్తేరులలో గడచింది. తెనాలిలోని వి.యస్. ఆర్. కళాశాల, వి.యస్.ఆర్ & యన్.వి.ఆర్. కళాశాల, గుంటూరు లోని జె.కె.సీ. కళాశాలలో 1957 నుండి 1991 వరకు అధ్యాపకుడి గా సామాజిక శాస్త్రాలను బోధిం చారు. ఆ తరువాత వడ్లమూడి లోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో కొంతకాలం పనిచేశారు. 'మిసిమి' మాసపత్రిక సంపాదకునిగా 1996 – 2011ల మధ్య వ్యవహరించారు.



అన్నపరెడ్డి తాము అధ్యయనం చేసిన అంశాలపై విస్తృతంగా రచనలు చేశారు. మొత్తం 83 గ్రంథాలు, 16 వేల పుటల్లో అవి పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. వీటిలో పలు పుస్తకాలు పదుల సంఖ్యలో పునర్ముద్రణలు పొందాయి. పలు విశ్వ విద్యాల యాల్లో పాఠ్య పుస్తకాలుగా, రిఫరెన్స్ గ్రంథాలుగా ఉన్నాయి. బౌద్ధాన్ని కూలంకషంగా అధ్యయనం చేసిన ఆయన తన జీవితాచ రణనీ బౌద్ధానికే పూర్తిగా అంకితం చేశారు. 1988లో రాసిన 'మానవీయ బుద్ధ' పుస్తకం మొదలుకుని, కొన్ని నెలల కిందట వెలువడిన 'అంగుత్తర నికాయం' సంపుటాల వరకూ ఆయన రాసినన్ని బౌద్ధ గ్రంథాలు దేశంలోనే ఇంకే భాషలో కూడా ఎవరూ రాయలేక పోవడం విశేషం. అన్నపరెడ్డి తన స్వీయ చరిత్రను 'అనాత్మవాది ఆత్మకథ (అలాత చక్ర)' పేరుతో రాశారు.

శాంతియుత సమాజానికి బుద్ధుని బోధనలే శరణ్య మని ఆయన చెప్పే వారు. బౌద్ధమతం అవలంబిం చిన తర్వాత అయన "అన్నపరెడ్డి బుద్ధఘోషుడు" అనే పేరుతో కూడా రచనలు చేశారు. ఇతనికి "బుద్ధరత్న", "సద్ధర్మ మహోపా ధ్యాయ" అనే బిరుదులు ఉన్నా యి. మొత్తం 75కు పైగా రచనలు చేశారు. విశాఖలో డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తార్కిక ఆలోచన లను పంచుకున్నారు. చదువు పూర్తయ్యాక తెనాలిలోని వియస్‌ఆర్ కాలేజీలో తర్కశాస్త్ర అధ్యాప కునిగా ఉద్యోగంలో చేరారు. అక్కడే ప్రముఖ రచయిత, విద్యావేత్త జివి కృష్ణారావుతో పరిచయం, స్నేహం అతనికి పెంపొందాయి. తనలోని సృజనాత్మకతకు ఆయనే ప్రేరణ అంటారు అన్నపరెడ్డి. బాల్య, కౌమారదశల్లో ఎదురైన సమాజ అసమానతలు, అవమా నాలు అన్నపరెడ్డిని హేతువాదం వైపు నడిపించాయి. త్రిపురనేని రామస్వామి రాసిన శంభూక వధ, యథార్థ రామాయ ణం, యథార్థ ప్రహ్లాద చరిత్ర, సూత పురాణం వంటివాటిని అన్నపరెడ్డి అధ్యయనం చేశారు. ఊరి రచ్చబండ మీద చెప్పే పురాణ ప్రసంగా లకు అడ్డుతగిలి, హేతు దృష్టితో ప్రశ్నలు వేసేవారు. అలా హేతు వాదినయ్యాను, నాస్తికుడిని అయ్యాను. ఈ రెండింటితో పాటు తరవాత బుద్ధుడు వచ్చి, నన్ను ఆనుభవిక వాదినీ, మానవతా వాదినీ చేసాడని ఆయన పేర్కొన్నారు..

చదువుకునే రోజుల్లోనే సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతాలపై నిశితంగా అధ్యయనం చేశారు. మనో విజ్ఞాన శాస్త్రాన్ని అవపోశన పట్టారు. కాలేజీ మాగజైన్‌కు 'ఫ్రాయిడిన్ థియరీ ఆఫ్ సెక్సువా లిటీ' అనే వ్యాసాన్ని రాశారు. ఇది పలువురి ప్రశంసలందు కున్నారు. సహాధ్యా యిలు ఆయన్ని 'ఆంధ్రా ఫ్రాయిడ్' అని పిలవడం ప్రారం భించారు. అయితే తన అధ్యయనాన్ని అన్నపరెడ్డి అక్కడితో ఆపలేదు. ఆ ప్రేరణతోనే 'స్వప్న సందేశం' అనే పుస్తకాన్ని రాశారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ కలలకు అర్థం చెప్పడం ఎలా? నాగరికత దాని అపశృ తులు, మనసు–మర్మం, మనసు గతినే మార్చిన ఫ్రాయిడ్..' తదితర పుస్తకాలను రాశారు.

"నా ఉద్దేశంలో చాలామంది రచయితలు – అందరూ అని అనను – గానుగెద్దు పోకడలనే పోతున్నారు రోకంటి పాట పాడుతు న్నారు. తమ స్వతంత్ర విచార ధారను సాగించలేక పోతు న్నారు. మౌలిక ప్రశ్నలను లేవనెత్త సాహసించలేక పోతున్నారు. బ్రతుకు వెనుక దాగివున్న రహస్య సూత్రం ఏమిటి?... ఏ రచయితా ఆలో చించడం లేదు"...అని అభిప్రాయాన్ని పదేపదే వ్యక్తం చేస్తుండే వారు. అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(84) 2021 మార్చి 9న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

# ఆమ్లెట్ తిని బోర్ కొట్టిందా?

# 'మష్రూమ్ ఆమ్లెట్'

## ఒక్కసారి తింటే రోజంతా ఫుల్ ఎనర్జీ!





**కావలసిన పదార్థాలు**

కోడి గుడ్లు: 2 లేదా 3
మష్రూమ్స్: ఒక కప్పు (సన్నగా తరిగినవి), వెన్న లేదా ఆలివ్ ఆయిల్: 1 టేబుల్ స్పూన్, రుచికి సరిపడా: ఉప్పు, మిరియాల పొడి, తురిమిన చీజ్: కొద్దిగా (ఆప్షనల్)
సన్నగా తరిగినవి: ఉల్లిపాయలు, కొత్తిమీర

**అటు రుచిని, ఇటు ఆరోగ్యాన్ని సమానంగా అందించే ఒక స్పెషల్ బ్రేక్‌ఫాస్ట్ రెసిపీని ఈరోజు మనం పరిచయం చేసుకోబోతున్నాం. హోటల్ స్టైల్‌లో ఫ్లఫీగా ఉండే 'మష్రూమ్ ఆమ్లెట్' ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.**

అతను ప్రతిరోజూ ఉదయం క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తాడు. కానీ, గంట గడవకముందే నీరసం వచ్చేస్తుంది. ఆమె బరువు తగ్గాలని డైట్ చేస్తోంది, కానీ ఆకలిని నియంత్రించుకోలేక జంక్ ఫుడ్ వైపు మొగ్గు చూపుతోంది. వీరిద్దరి సమస్యకు పరిష్కారం వారి అల్పాహారంలోనే ఉంది. సాధారణ గుడ్డుకు 'మష్రూమ్స్' తోడైతే, అది ఒక అద్భుతమైన ఎనర్జీ బూస్టర్‌గా మారుతుందని మీకు తెలుసా? కేవలం 10 నిమిషాల్లో తయారయ్యే ఈ వంటకం మీ మెటబాలిజంను పెంచడమే కాకుండా, శరీరానికి కావాల్సిన పోషకాలను సమృద్ధిగా అందిస్తుంది.

### తయారీ విధానం

చాలామంది మష్రూమ్స్‌ను నేరుగా గుడ్డు మిశ్రమంలో కలిపేస్తుంటారు. దీనివల్ల మష్రూమ్స్ లోని నీరు బయటకు వచ్చి ఆమ్లెట్ ముద్దగా మారుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఈ పద్ధతి పాటించండి. మొదట ఒక పాన్‌లో కొద్దిగా వెన్న వేసి, మష్రూమ్ ముక్కలను గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి.
ఒక బౌల్‌లో గుడ్లు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా నురగ వచ్చే వరకు గిలకొట్టాలి. మీరు ఎంత బాగా మిక్స్ చేస్తే ఆమ్లెట్ అంత మెత్తగా, ఫ్లఫీగా వస్తుంది. తర్వాత అదే పాన్‌ను తక్కువ మంటపై ఉంచి, గుడ్డు మిశ్రమాన్ని వేయాలి. అది కాస్త సెట్ అవుతున్న సమయంలో, ముందుగా వేయించిన మష్రూమ్స్, చీజ్ మరియు ఉల్లిపాయ ముక్కలను ఒక వైపున వేసి ఆమ్లెట్‌ను జాగ్రత్తగా సగానికి మడవాలి. రెండు నిమిషాలు చిన్న మంటపై మగ్గనిచ్చి, చివరగా కొత్తిమీర చల్లుకుంటే వేడివేడి మష్రూమ్ ఆమ్లెట్ సిద్ధం.

మష్రూమ్స్‌లో విటమిన్ డి మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. గుడ్డులోని ప్రోటీన్‌తో ఇవి కలిసినప్పుడు కండరాల నిర్మాణానికి మరియు బరువు తగ్గడానికి అద్భుతంగా తోడ్పడతాయి. ఇది తింటే మధ్యాహ్నం వరకు మీకు ఆకలి వేయదు, దీనివల్ల అనవసరమైన చిరుతిళ్లకు దూరంగా ఉండవచ్చు. ఆరోగ్యం అనేది మనం తీసుకునే ఆహారంపైనే ఆధారపడి ఉంటుంది. రొటీన్ వంటకాలకు ఇలా చిన్నపాటి మెరుగులు దిద్దితే ఆరోగ్యం మెండుగా ఉంటుంది.

పైసా ఖర్చు లేకుండా

# ఇంట్లోనే బరువు తగ్గండిలా..

ఈ సూపర్ ఫార్ములాతో కిలోలకు కిలోలే..



చాలా మందికి రోజును టీ లేదా కాఫీతో ప్రారంభించే అలవాటు ఉంటుంది. అయితే బరువు తగ్గాలనుకునే వారు చక్కెరను పూర్తిగా పక్కన పెట్టాలి. చక్కెర లేని నిమ్మకాయ టీ, బ్లాక్ కాఫీ లేదా బ్లాక్ టీ తీసుకోవడం ఉత్తమం. 100 మి.లీ పాలతో చక్కెర లేదా బెల్లం లేకుండా తాగవచ్చు. మనం తినే ఇడ్లీ, దోసెలలో స్టార్చ్ ఎక్కువగా ఉంటుంది. దీనికి బదులుగా 100 గ్రాముల ఉడికించిన లేదా కాల్చిన వేరుశనగలు తినండి. ఇది స్టార్చ్‌ను భారీగా తగ్గించడమే కాకుండా ఇందులోని ప్రోటీన్ కడుపు నిండుగా ఉంచి త్వరగా ఆకలి వేయకుండా చేస్తుంది.

డైటింగ్ సమయంలో మధ్యలో ఆకలి వేయడం సహజం. ఆ సమయంలో చిరుతిండి జోలికి వెళ్లకుండా దోసకాయను ఎంచుకోండి. ఇందులో నీటి శాతం ఎక్కువ, కేలరీలు తక్కువ. ఇది మీ ఆకలిని చంపడమే కాకుండా శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది.

మీరు ప్రతిరోజూ తినే అన్నాన్ని మూడు భాగాలుగా అనుకుంటే.. ఒక భాగం మాత్రమే అన్నం తిని, మిగిలిన రెండు భాగాలను కూరగాయలు, గుడ్లతో భర్తీ చేయండి. రెండు గుడ్లను ఉడికించి గానీ లేదా ఆమ్లెట్ రూపంలో గానీ తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఫైబర్, ప్రోటీన్ అందుతాయి.

సాయంత్రం వేళ తియ్యని టీకి బదులు జామకాయ తినడం మేలు. ఇక రాత్రి పూట దోసెలు లేదా చపాతీల సంఖ్యను తగ్గించి.. వాటి స్థానంలో 100 గ్రాముల పచ్చి బఠానీలు, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు లేదా చికెన్, పనీర్ చేర్చుకోవాలి. రాత్రి 8 గంటలలోపే భోజనం ముగిస్తే జీర్ణక్రియ సజావుగా సాగుతుంది.



ఆహార నియంత్రణతో పాటు రోజుకు కనీసం ఒక గంట నడవడం తప్పనిసరి. రోజుకు 3 నుండి 4 లీటర్ల నీరు తాగడం వల్ల శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. ఒత్తిడి తగ్గడానికి, అవయవాల పనితీరు మెరుగుపడటానికి 6 నుండి 8 గంటల గాఢ నిద్ర అవసరం.

సమ్మర్ స్పెషల్ ఫ్రూట్..

# ఈ పండ్లు తింటే గుండెకు!

**వేసవిలో ఫాల్సా పండ్లు తినడం ద్వారా శరీరానికి చల్లదనం, శక్తి మరియు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అందుకే ఈ సీజన్‌లో ఈ పండును ఆహారంలో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.**

ఫాల్సా పండ్లలో విటమిన్ ఙ, విటమిన్-ఙా, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాకుం డా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. వేసవిలో ఎక్కువగా చెమటలు పడటం వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడుతుంది. అలాంటి సమయంలో ఫాల్సా పండ్లు తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది మరియు దాహం తగ్గుతుంది. ఫాల్సా పండ్లు శరీరాన్ని చల్లగా ఉంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పండ్లతో తయారుచేసే జ్యూస్ లేదా శర్బత్ వేసవిలో చాలా మంది తాగుతారు. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే హీట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఫాల్సా పండ్లు ఉపయోగపడతాయి.

జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఫాల్సా పండ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. దీంతో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఫాల్సా పండ్లు తినడం వల్ల ఆకలి కూడా పెరుగుతుంది. హృదయ ఆరోగ్యానికి కూడా ఫాల్సా పండ్లు మంచివి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడతాయి. అలాగే చెడు



కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె సంబంధిత సమస్యలను నివారించడంలో కూడా సహాయపడతాయి. రక్తపోటు సమస్యలతో బాధపడుతున్న వారికి కూడా ఈ పండ్లు ఉపయోగకరంగా ఉంటాయి.
చర్మ ఆరోగ్యానికి కూడా ఫాల్సా పండ్లు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడ తాయి.
అలాగే వేసవిలో వచ్చే చర్మ సమస్యలు, అలసట వంటి సమస్యలను తగ్గించ డంలో కూడా ఈ పండ్లు ఉపయోగప డతాయి. అయితే ఫాల్సా పండ్లను మితంగా మాత్రమే తీసుకోవాలి. ఎక్కువగా తింటే కొందరికి జీర్ణక్రియ సమస్యలు రావచ్చు. కాబట్టి సరైన పరిమితిలో తీసుకుంటే ఫాల్సా పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

## నా కంటి కెమెరాలో

నాకు తెలిసిన నాలుగు ముచ్చట్లు నలుగురి
మనసు పొరలపై నవ్యంగా ఆర బోస్తుంటే
పొద్దు తిరుగు పువ్వులే నా వైపు తిరుగుతూ
కొలనులో కలువోలే పక్కున నవ్వేసింది
మబ్బు విడిచిన నిండు చందమామ లా
ఆమె మోము నా కండ్లకు కను విందు చేసి
నా కంటి కెమెరాలో అధ్భుత చిత్రమై నిలిచింది

మధుర మాటల పొట్లాన్ని నా పైన విస్రేసి
నైటంత నేత్రాలకు జాగారాన్ని రాసిచ్చింది
మిస్ డ్ కాల్ తో నన్ను మెస్మరైజ్ చేసేసి
నా ఊహల జగతికి ఆమె గేట్లు తెర్చేసింది
జిందగీ మొత్తం జాన్ గా మారింది

సూర్యున్ని చీకట్లు మింగేసిన తర్వాత
పుట్ట లో నుంచి ఉసిల్ల మాదిరిగా మెసేజ్ లు
నా చరవాణిని చుట్టేసి నన్ను గిలిగింతలు
పెట్టేస్తుంటయ్
ఆమె పలుకులలో హాస్య గుళ్కిలను జోడించి
నా పెయ్యి పై సుతారంగా చల్లేస్తుంది
నవ్వుల కొమ్మపై నిలబడి ఆమె ఉల్లాస
పాయాసాన్ని తాగిస్తుంది.

ఇప్పుడు మేము కొత్త లోకంలో విహరిస్తూ
కాలానికి కన్ను కుట్టేలా , జనాలు జలసి
పడేలా నదిలా సాగిపోతున్నాము
అలకలు , ఆఫిన్ లు ఆనందంగా
అనుభవిస్తూ , కోపాలను , కొర్రీలను
కొసరి కొసరి పంచుకుంటున్నాము
యుగళ గీతాలకు కేరాఫ్ గా నిలుస్తున్నాము

**-తాటిపాముల రమేశ్ ( తార )**
**7981566031**

# గ్లాకోమా రహిత సమాజాన్ని నిర్మించలేమా !

(08 – 15 మార్చి "ప్రపంచ గ్లాకోమా వారం" సందర్భంగా)

దృష్టిని దోచుకునే అదృశ్య శత్రువుగా గ్లాకోమా వ్యాధి మిలియన్ల ప్రజల చూపును మింగేస్తున్నది. "కంటి చూపును దోచుకునే రహస్య దొంగ"గా పేరుగాంచిన గ్లాకోమా వ్యాధి చికిత్స కన్న నివారణే మిన్న అని నిర్ధారణ అయ్యింది. కంటి చూపుకు ప్రధానమైన "దృష్టి నాడీ లేదా ఆప్టిక్ నర్వ్" దెబ్బతినడంతో బయట పడే అంధత్వాన్ని గ్లాకోమా వ్యాధి అని పిలుస్తాం. కంటి చూపును నియంత్రించడం, నేత్ర ఆకారం నిలవడానికి అవసరమైన నిర్దిష్ట పీడనాన్ని కల్పించడంలో దృష్టి నాడి ఉపయోగపడుతున్నది. దృష్టి నాడి బలహీనం అయినపుడు లేదా దెబ్బతిన్నపుడు నేత్ర పీడనం పరిమితులు దాటి దృష్టి నాడిపై దుష్ప్రభావాన్ని కలిగించడం వల్ల చూపుక్రమంగా మందగించడంతో పాటు అలాగే నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంధత్వం కూడా కలుగుతుందని సాధారణం ప్రజలకు అవగాహన కల్పించటానికి ప్రతి ఏట మార్చి మాసపు రెండవ వారంలో, అనగా 08 మార్చి నుండి 15 మార్చి 2026 వరకు విశ్వవ్యాప్తంగా 2010 నుంచి "ప్రపంచ గ్లాకోమా వారోత్సవాలు" నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

**తొలి దశలో గుర్తించడమే ఉత్తమ మార్గం:**
గ్లాకోమా ముదిరితే చూపు క్రమంగా తగ్గుతూ నేత్ర వైద్య నిపుణులు కూడా చికిత్స చేయలేని శాశ్వత అంధత్వం కూడా కలుగుతుందని తెలుసుకొని ప్రతి ఏట నేత్ర వైద్యులను సంప్రదించి గ్లాకోమా వ్యాధి నిర్ధారణకు సహకరించాలి. ఎలాంటి వ్యాధి లక్షణాలు లేని కారణంగా గ్లాకోమా రాకను గుర్తించడం కష్టం అవుతుంది. అన్ని వయస్సుల వారికి వచ్చే అవకాశాలున్న గ్లాకోమా వ్యాధి వృద్ధుల్లో అధికంగా



కనబడుతుంది. ప్రపంచ అంధత్వంలో రెండవ అతి పెద్ద సమస్యగా గుర్తించిన గ్లాకోమా వ్యాధికి సరైన చికిత్స నేటికీ అందుబాటులో లేనందున తొలి దశలో గుర్తించి వైద్యుల సలహాలతో దృష్టిని నిలుపుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా 80 మిలియన్ల గ్లాకోమా రోగులు ఉన్నప్పటికీ ఇంకా నిర్ధారణ కాని ప్రజలు అనేకులు ఉండవచ్చనీ అంచనా. భారత్‌లో గ్లాకోమా వ్యాధిగ్రస్తులు 12 మిలియన్లకు పైగా ఉండవచ్చని, వీరిలో 1.2 మిలియన్లు చూపును కూడా కోల్పోయారని తెలుస్తున్నది. పౌర సమాజంలో 90 శాతం వరకు గ్లాకోమా వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో విఫలం అవుతున్నాం.

**ప్రపంచ గ్లాకోమా వారోత్సవాలు–2026 ఇతివృత్తం:**
2025 ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల ఇతివృత్తంగా "గ్లాకోమా రహిత ప్రపంచ నిర్మాణానికి ఐక్యం అవుదాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. గ్లాకోమానునతొలి దశలో గుర్తించడానికి ప్రతి ఏట నేత్ర వైద్యులతో పరీక్షలు చేయించుకోవడం, ప్రజలకు వ్యాధి పట్ల అవమాన కల్పించడం, తగు చికిత్సను తీసుకుంటూ వ్యాధిని అదుపు చేయడం లేదా నయం చేసుకోవడం, గ్లాకోమా పట్ల పూర్తి స్థాయి పరిశోధనలు జరపడం, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారాలు నిర్వహించడం, ముదిరితే చికిత్స కష్టం కావడం లాంటి ప్రచారాలు నిర్వహించాలి. ఐరాస – డబ్ల్యూహెచ్ఒ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2.3 శాతం వరకు గ్లాకోమా రోగులు ఉన్నారని, దాదాపు 4.5 మిలియన్ల ప్రజలు చూపును సహితం కోల్పోయి ఉంటారని తెలుస్తున్నది. కంటిలో నిరంతరం నియమిత జల ద్రావాలు ఊరుతూ, కొంత జలం బయటకు కూడా వస్తుంది. ఈ జల ద్రవం ఊరడం తగ్గినపుడు నేత్ర వ్యాధులకు దారి పడుతుంది. వయస్సు, జాతి, బీపీ, షుగర్, ఇతర వ్యాధులు, కుటుంబ నేపథ్యం, హ్రస్వ దృష్టి లాంటి అంశాలపై దీర్ఘకాలిక గ్లాకోమా ఆధారపడి ఉంటుంది.

ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల్లో భాగంగా ఉచిత నేత్ర వైద్య శిబిరాల నిర్వహణ, గ్లాకోమా రోగులకు చికిత్సలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు, ఉపన్యాసాలు లాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఉత్తమం. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకున్నట్లు, చూపు ఉన్నప్పుడే తరుచుగా నేత్ర పరీక్షలు నిర్వహించుకుంటూ, భయానక అంధత్వానికి దూరంగా ఉందాం, అందరి కంటి చూపును పువ్వుల్లో పెట్టి కాపాడుదాం.

**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# వెండి తెర వెన్నెల రాణి దేవికా రాణి

రూప లావణ్యం, అద్భుత నటనా చాతుర్యం, అద్వితీయ అందం కలగలిపిన నాటి మేటి సినీ నటి దేవికా రాణి. ఆడపిల్లలు సినిమాలలో నటించడం తప్పుగా భావించే నాటి రోజులలోనే సినిమాలలో నటించిన భారతీయ తెర ప్రథమ మహిళ ఆమె. ఆమె తొలి సినిమా నటి, నిర్మాత, స్టూడియో అధినేత్రి. సినిమా నటన, నిర్మాణం, డిజైనింగ్, మేకప్ మొదలయిన శాఖలలో శిక్షణ పొందిన తొలి భారతీయ మహిళ. నాటి రోజుల్లో లండన్ వెళ్ళి ఆర్కిటెక్చర్, టెక్స్టైల్స్, డెకరేషన్ ఇంజనీరింగ్లో శిక్షణ పొందారామె.
దేవికా రాణి (మార్చి 30, 1908 – మార్చి 9, 1994) సుప్రసిద్ధ సినీ నటి. పద్మశ్రీ, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుల గ్రహీత. నటిగా, నిర్మాత గా భారతీయ చిత్ర పరిశ్రమలో ఆమె చేసిన పాత్ర మరువలేనిది.
స్వాతంత్ర్యానికి ముందు మహిళా మార్గదర్శకుల్లో ఆమె ఒకరు. భారతీయ తెర ప్రథమ మహిళ (ఫస్ట్ లేడీ ఆఫ్ ఇండియన్ సినిమా)గా గుర్తింపు పొందిన నటి. వెండి తెర మీద తొలి ముద్దు సన్నివేశంలో నటించిన భారతీయ నటి దేవికా రాణీయే. దేవికా రాణి తన భర్త హిమాన్షు రాయ్‌తో కలిసి 1943లో బాంబే టాకీస్‌ను స్థాపించారు. ఇది భారత దేశంలోని మొట్ట మొదటి సుసంప న్నమైన స్టూడియోలలో ఒకటి. 1933లో భారతీయ సినిమాలో మొట్ట మొదటి ఆంగ్ల భాషా టాకీగా తీసిన 'కర్మ' సినిమాలో హిమాంశు ను ఆమె నాలుగు నిమిషాలు ముద్దు పెట్టుకుని సంచలనం సృష్టించిన తొలి తరం సంచలన డేరింగ్ నేటి.

ఈమె 1908 మార్చి 30వ తేదీన నాటి మద్రాసు ప్రెసిడెన్సీ, నేటి ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ పట్టణంలో జన్మించారు. ఆమె తల్లిదండ్రులు లీలా చౌధురి, కల్నల్ మన్మథ్నాథ్ చౌధురిలు. వీరు నోబెల్ బహుమతి గ్రహీత, గురుదేవ్ రవీంద్రునికి దగ్గరి బంధువులు, విద్యావంతులకు నిలయమైన సంపన్న జమీందారీ కుటుంబం వీరిది. భారతదేశం లోను, మద్రాసు ప్రెసిడెన్సీలోను తొలి సర్జన్ జనరల్ కల్నల్ చౌధురి.

8 ఏళ్ళ వరకు బాల్యపు విద్యాభ్యాసాన్ని శాంతినికేతన్లో

**దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు తొలి గ్రహీత దేవికా రాణి**



సాగించారు. 9 ఏళ్ళ వయస్సులోనే శాంతి నికేతన్లో విద్యాభ్యాసం తర్వాత ఉపకార వేతనం మీద లండన్ వెళ్ళి అక్కడ రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమటిక్ ఆర్ట్స్, మ్యూజిక్లో సంగీతం, నటన లో శిక్షణ పొందారు. 1920 నాటికి పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆమె తన బాల్యంలో ఎక్కువ భాగం లండన్‌లో గడిపారు, అక్కడ ఆమె నటన, సంగీతం, వాస్తుశిల్పం అభ్యసించారు. రాయల్ అకాడమీ ఆఫ్ డ్రెమొటిక్ ఆర్ట్స్, రాయల్ అకాడమీ ఆఫ్ మ్యూజిక్ లో చేరారు. వివిధ కళలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని, నైపుణ్యతను సంపాదించారు. ఇవే తరువాత కాలంలో సినిమా రంగంలోని వివిధ రంగాలలో ఈమెని అత్యున్నత స్థాయిలో నిలిపాయి. ఆమె టెక్స్టైల్ డిజైనర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించగా, హిమాన్షు రాయ్, న్యాయవాదిగా మారిన చలనచిత్ర నిర్మాతను కలుసుకున్న తర్వాత ఆమె జీవితం ఒక మలుపు తిరిగింది.

జర్మనీలో ప్రసిద్ధ సినీ నిర్మాతగా పేరు పొందిన హిమాంశు రాయ్ తో పరిచయం ఏర్పడి తర్వాత అది ప్రేమగా మారి 1929లో పెళ్ళి చేసు కున్నారు. ఆమె చిత్ర నిర్మాణం విషయంలో నేర్చుకోవడానికి బెర్లిన్‌కు వెళ్ళి, బెర్లిన్ లోని యు.ఎఫ్.ఎ. స్టూడియోలో మేక ప్, కాస్ట్యూమ్ డిజైనింగ్ మొదలైన విభాగాల్లో శిక్షణ పొందారు.

స్వదేశానికి తిరిగివచ్చి స్వంతంగా "కర్మ" (1933) అనే ఆంగ్ల చిత్రాన్ని నిర్మించారు. దేవికారాణి నాయికగా, హిమాంశు రాయ్ నాయకునిగా దీనిని హిందీలోకి అనువదించి విడుదల చేసారు కూడా.

1934లో "బాంబే టాకీస్" అనే సంస్థను స్థాపించి ఎందరో ఔత్సా హిక కళాకారుల్ని చేర్చుకొని వివిధ రంగాల్లో శిక్షణ నిచ్చారు. దేవికా రాణి కూడా భారతీయ సినిమాకు మధుబాల, ముంతాజ్, దిలీప్ కుమార్ వంటి అమూల్యమైన రత్నాలను అందించిన నిర్మాత. బాంబే టాకీస్ తీసిన చిత్రాలలో దేవికా రాణి, అశోక్ కుమార్ ల జంట హిట్ పెయిర్ గా పేరు పొందారు. వారు మొదటగా జీవన్ నయ్యా (1936)లో కలిసి నటించారు. అశోక్ కుమార్, దేవికా రాణి తరచుగా దేశభక్తి జన్మభూమి (1936), ప్రేమకథ ఇజ్జత్ (1937) మరియు పౌరాణిక సావిత్రి (1937) వంటి చిత్రాలలో కలస. నటించిన జంట. అంజాన్ (1941) వారు కలిసి తెరపై వచ్చిన చివరి చిత్రం. ఆమె నటించిన 16 చిత్రాలలోని చాలా పాత్రలు సంఘర్షణాత్మక మైనవి. అనేక మహిళా కేంద్రీకృత చిత్రాలను చేశారు. బాంబే టాకీస్ ద్వారా అచూన్ కన్యలో నటించగా, ఈ చిత్రం బ్రాహ్మణ అబ్బాయి మరియు అంటరాని అమ్మాయి ప్రేమ కథ ఆధారంగా మరియు సమాజంలోని కుల వ్యవస్థను ధైర్యంగా సవాలు చేసింది. సమాజ వివక్షతకు గురయ్యే హరిజన యువతిగా అచూత్ కన్య (1936) లో, తల్లి కాలేని గృహిణిగా నిర్మల (1939) లో, అనాథగా దుర్గ (1939), తిరగ బడిన మహిళగా సావిత్రి (1937) లో విధివంచితు రాలైన బ్రాహ్మణ యువతిగా జీవన్ ప్రభాత్ (1937) లో ఆమె నటన అనితర సాధ్యమైనది.

1940 మే 19లో హిమాంశు రాయ్ హఠాన్మరణం పొందడంతో బాంబే టాకీస్ నిర్వహణ బాధ్యత ఆమె చేతిలో పడింది. తర్వాత తీసిన బసంత్, కిస్మత్, అంజానా మొద లైన చిత్రాలు ఆర్థికంగా లాభాలు తెచ్చి పెట్టాయి.

తర్వాత బాంబే టాకీస్ స్టుడియోను దర్శించడానికి వచ్చిన సుప్రసిద్ధ రష్యన్ చిత్రకారుడు స్వెతస్లోవ్ రోరిక్ తో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారి 1945లో వివాహానికి దారి తీసింది. తర్వాత ఆమె సినీరంగానికి



దూరమయ్యారు.

భారతీయ సినిమాకు పితామహు డుగా భావించబడే దాదాసాహెబ్ ఫాల్కే శతజయంతి సందర్భంగా 1969 లో దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేయగా, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు నెలకొల్పిన తొలిసారి 1969లో చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకు గుర్తింపుగా దేవికా రాణి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న మొదటి గ్రహీతగా నిలిచారు. ఆ తర్వాత కాలంలో పృథ్వీ రాజ్ కపూర్, రూబీ మేయర్స్, బి.యన్ సర్కార్ లాంటి వాళ్ళకు ఈ అవార్డ్ అందచేశారు. ఆమె సినిమా రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభు త్వం 1958లో పద్మశ్రీ పురస్కారం ఇచ్చింది. చివరి రోజుల్లో బెంగుళూరులో గడుపు తూ 1994 మార్చి 9 తేదీన 85 ఏళ్ల వయసులో ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

**బిజెపి నేత మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి**





**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా హాజరై, మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, పిట్ల మల్లేష్ ,గోపాల్ గౌడ్, మురళీకృష్ణ, శివానంద్, రమాదేవి, శారదా, రేవతి సింగ్, భవాని, లక్ష్మి, లలిత, కృష్ణవేణి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలి

**అమ్మవారిని వేడుకున్న కేఎం ప్రతాప్**



**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ గ్రామంలో వెలసిన మూడు గుళ్ల దేవస్థానం 11వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడుగుళ్ల అమ్మవార్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కవాడి బాల్ రెడ్డి, సామల రాఘవరెడ్డి, నరసింహారెడ్డి, జిట్టా బలవంత రెడ్డి, కవాడి గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, జోషి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**అల్వాల్, మార్చి 8 (నినాదం):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ తుర్కపల్లి బంధంబస్తీలోబీజేపీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చ ప్రచార కార్యదర్శి మోయి సుజాత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ లోని మహిళలకు శాలువాలతో సత్కరించి బహుమతులు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరుఅని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అజయ్ రెడ్డి,దండుగుల వెంకటేష్, ఉదయ్ ప్రకాష్, ఆనిమి రెడ్డి,ప్రదీప్,మంద విజయ్,పద్మిని,స్వర్ణలత, అనురాధ,రజిత,సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**ప్రతి కుటుంబ అభివృద్ధికి ఆ ఇంటి ఇల్లాలే బలం**

**డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్**





**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు షాపూర్ నగర్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి కుటుంబ అభివృద్ధికి మహిళలే బలమన్నారు. ఈ సందర్భంగా డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు హేమలత రెడ్డి, పుప్పాల వాణి, డాక్టర్ హర్షిని కలిసి మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మహిళలను శాలువాలతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవ కానుకగా హాజరైన మహిళలకు చీర లను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని, మహిళలకు గౌరవం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు నేతి రాజా పార్టీ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, కాలనీ మాజీ అధ్యక్షులు చెక్క సురేష్ బాబు, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు సాయి బాబా, రోషన్, రాజ్ కుమార్, రవికుమార్, ముకుందరావు, డేవిడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ అండగా ఉంటుంది





**కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డీసీసీ మహిళా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడాయి. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అండగా నిలుస్తూ వారి అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని తెలిపారు.

**ఐఎన్టీయూసీ కార్యాలయం వద్ద..**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐఎన్టియుసి మహిళా నాయకురాలు బాల్నే లలిత ఆధ్వర్యంలో జీడిమెట్ల ఐ ఎన్ టి యు సి కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. వారి సమక్షంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి చేతులు మీదిగా మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణి చేశారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఆర్థిక స్థలంబన పొందుతూ సంపూర్ణ అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా మహిళలకు కొలనుమంతరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఇండియా దళిత సేనా అధ్యక్షులు డా!!అవిజే జేమ్స్, షాపూర్ నగర్ మాజీ కార్పొరేటర్ బట్ట పాల కృష్ణ ,డి. సతీష్ బాబు,సిద్దనోల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్,ఎండీ రజాక్, నందిని, రాధా, జెన్నీఫర్, అచ్చమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం

**పాత జ్ఞాపకాలను నెమరేసుకున్న 1973 - 75 బ్యాచ్**

**మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు**



**అల్వాల్, మార్చి 8 (నినాదం):** జ్ఞాపకాలు ఎప్పుడు మధుర స్మృతులుగా ఉంటాయని మాసబ్ ట్యాంక్ పూర్వ విద్యార్థులు అన్నారు. అల్వాల్ లోని సూర్య నగర్‌ల 1973-75వ పాలిటెక్నిక్ పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ స్నేహితులు మిత్రులు ఆనందంగా కలుసుకున్నారు. ఎమిత్రులుత్సరాల కలుసుకొని పాత జ్ఞాపకాలను అనుభవాలను పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. స్నేహ బంధాన్ని మరింత బలపరుచుకుంటూ ఇలాంటి సమావేశాలు తరచుగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగమయ్య, నాగేశ్వరరావు, ఎం పి ఎల్ మూర్తి, టి ఎల్ ఎన్ మూర్తి, హరేందర్, విజయ్ కుమార్, జీ రమేష్, నాగరాజు రవు, రాఘవేందర్ వు, ప్రభాకర్ చారి, శాస్త్రి, సర్వేశ్వర, అనకర్ రావు, సరే సర్వరావు, పరమేశ్వర్, మహదేవ్, సుధాకర్ పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల సేవలు వెలకట్టలేనివి

**• అడ్మిన్ ఎస్ఐ రాముునాయక్**



**జవహర్‌నగర్, మార్చి 8 (నినాదం):** సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శమిస్తున్న మహిళా పోలీసుల సేవలు వెలకట్ట లేనివని అడ్మిన్ ఎస్ఐ రాము నాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అడ్మిన్ ఎస్సై రాము నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పండుగలా జరిగాయి. ఈ సందర్భంగా రాము నాయక్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసులు పురుషులతో సమానంగా అత్యంత ధైర్యసహసాలతో విధులు నిర్వర్తిస్తున్నారని, సమాజ శ్రేయస్సు కోసం వారి సేవలు వెల కట్టలేని వని తెలిపారు. ప్రతి మహిళ ఉద్యోగి తన వృత్తిలో రాణిస్తూనే సమాజ మార్పునకు కృషి చేయాలని తెలిపారు. స్త్రీ లేనిదే మనిషి జననం లేదని అసలు సృష్టే లేదని సమాజంలో మహిళలు సాధించిన విజయాలను స్మరించుకుంటూ ముందు తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మహిళలు నేడు అనేక రంగాల్లో అనేక విజయాలు సాధిస్తున్నారని సామాజిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ రంగాల్లో మహిళలు ఎంతో గొప్ప విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మహిళ లు సమానత్వ సాధనలో మరింత కృషి చేయాలని పిలుపునిస్తూ, ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నామని తెలిపారు.

అనంతరం మహిళ ఎస్సై మౌనిక సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మహిళ పోలీసులు, స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపురం కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి



**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహాదేవపురం కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇంటి రిజిస్ట్రేషన్, నూతన ఇంటి నిర్మాణం అనుమతులు, వారి స్థలాలను ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చడం వంటి సమస్యలతో పాటు స్థలాల క్రమబద్ధీకరణ గురించి ఆదివారం మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ కాలనీవాసులతో మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఇన్చార్జి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి,కాలనీవాసులు ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, ప్రవీణ్ కుమార్, జంగారెడ్డి పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

**నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284 డివిజన్ గణేష్ నగర్ కాలనీ వాసులు బోలె సుబ్బారావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక స్థానిక మాజీ కార్పొరేటర్ కే ఏం గౌరీష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించారు. సుబ్బారావు చికిత్స కు కావలసిన ఆర్థిక సహాయంను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. ఆదివారం కొలను హనుమంత రెడ్డి మంజూరైన రూ 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ఓసి మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలవాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**మల్కాజిగిరి, మార్చి 8(నినాదం):** మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి లో మాజీ కార్పొరేటర్ లు నిరుగొండ నిరుగొండ మంజుల గౌడ్, జగదీశ్ గౌడ్ ల ఆధ్వర్యంలో శానిటేషన్ వర్కర్స్, ఆశ వర్కర్లకు, అంగన్వాడి టీచర్స్ లకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి, తన చేతుల మీదుగా శానిటేషన్ వర్కర్స్, ఆశ వర్కర్లకు, అంగన్వాడీ టీచర్స్ కు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, రాహుల్, అంజయ్య, రాము యాదవ్, వెంకన్న, చిన్న యాదవ్, ప్రభాకర్ గౌడ్, ఉపేందర్, కుమార్, బాబు, వేణు యాదవ్, సుధాకర్, జనార్దన్, కోటేశ్వర, శ్రీకాంత్, కిరణ్, నవీన్, కృష్ణ గౌడ్, నర్సింగ్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి వారధులు





**బిఆర్ఎస్ ఎల్.పి.విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద**

**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం):** జగద్గిరిగుట్టలోని షిర్డీ హిల్స్"ఎ" వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ కే.పి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛం అందజేసి తమను పరిచయం చేసుకున్నారు. కాలనీ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ తరఫున ఎమ్మెల్యే కు పలు వినతులు తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసుల సహకారంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సాయి, సభ్యులు - విజయ్ రావు, గణపతి, సుందర్ రాజ్, ప్రకాష్ రాజ్,శరణప్ప, స్టాలిన్, శశి భూషణ్, రవి, తిరుమల రెడ్డి, లక్ష్మారెడ్డి, తారా సింగ్, రూకేష్, మధు, స్థానిక నాయకుడు బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎస్సై మోహన్ కృష్ణ



**వికారాబాద్, మార్చి (నినాదం ):** పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితానికి మొదటి మెట్టుగా భావించాలని పరిగి పట్టణ ఎస్ ఐ మోహన కృష్ణ సూచించారు. ఆదివారం పరిగి పట్టణంలో ని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించారు. ముందుగా ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకుడు, వ్యవసాయ కమిటీ వెంకటయ్యలతో కలిసి పరీక్ష పత్రాలను విడుదల చేశారు. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం, చింత లేకుండా పరీక్షలు రాయాలని భవిష్యత్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని బాగా చదవాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ ,జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి భయాందోళనకు గురి కాకుండా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ ను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు పోరాటాలే కాకుండా అనునిత్యం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు భయపడకుండా ఆందోళన పడకుండా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఎస్ఎఫ్ఐనాయకులు ఎల్లపుడు అందుబాటులో వుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరిగి పట్టణ అధ్యక్షుడు శివ, పట్టణ కార్యదర్శి ఖలీమ్, డివిజన్ కమిటీ సభ్యులు సుమేర్ శివలీల పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**అమీన్‌పూర్ (పటాన్చెరు), మార్చి 8 (నినాదం):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హ్యూ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు గల ఆడపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగలక్ష్మి, ఆస్పత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కంకర శీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్వరాంజలి డ్యాన్స్ అకాడ మీ వారిచే నిత్య ప్రదర్శన



**అల్వాల్, మార్చి 8 (నినాదం):** మాదాపూర్ లోని శిల్పారామంలో స్వరాంజలి డాన్స్ అకాడమీ వారిచే నృత్య ప్రదర్శన ప్రదర్శించారు. అల్వాలకు చెందిన స్వరాంజలి అకాడమీటీచర్ వర్ష తన స్టూడెంట్స్ తో శిల్పారామంలో భరతనాట్యం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలు దశావతారాలు నృత్యం ప్రదర్శించడం ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారు తల్లిదండ్రులు మాట్లాడుతూ శిల్పారామంలో మా పిల్లలు నాట్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని స్వరాంజలి అకాడమీ వాళ్ళు ఇంకెన్నో ప్రోగ్రాములు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మహిళా కార్మికులకు సన్మానం



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 08 (నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాళ్లను బీజేపీ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ కొండాపురం జగన్ ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మహిళా పారిశుద్ధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ఎండనక, వాననక వారు పడుతున్న శ్రమ అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ముఖ్యంగా పారిశుద్ధ్య రంగంలో వారి క్రమశిక్షణ, అంకితభావం అభినందనీయమని ఆయన తెలిపారు. అనంతరం, మహిళా కార్మికులకు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు.

# హెచ్‌సీఏలో అవినీతిపై బండి సంజయ్ ఆగ్రహం

**ప్రతిభకు ప్రాధాన్యం కల్పించేందుకు 'ఖేలో ఇండియా మిషన్'తో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**




**కరీంనగర్, మార్చి 8(నినాదం):** రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ముందుకు రావడానికి సరైన పరిస్థితులు లేకపోవడం బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో (హెచ్‌సీఏ) ఎంపికల్లో పైరవీలు, డబ్బులు ప్రభావం చూపుతున్నాయనే ఆరోపణలు క్రీడాకారుల ప్రతిభను దెబ్బతీస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ దుష్ప్రవర్తనకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు.క్రీడల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రాబోయే దశాబ్దానికి 'ఖేలో ఇండియా మిషన్'ను అమలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా క్రీడాకారుల సమగ్ర ప్రతిభాభివృద్ధి, కోచ్‌లు మరియు సహాయక సిబ్బంది వ్యవస్థాగత బలోపేతం, క్రీడా విజ్ఞానం మరియు సాంకేతిక వినియోగం పెంపొందించబడతాయని చెప్పారు. అలాగే దేశవ్యాప్తంగా పోటీలు, లీగ్‌లు నిర్వహిస్తూ క్రీడా సంస్కృతిని విస్తరించనున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 1 నుంచి 7 వరకు నిర్వహించిన 'ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్' క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. వివిధ అసెంబ్లీ కేంద్రాల నుంచి ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలైన జట్లు, క్రీడాకారులకు జిల్లా కలెక్టరేట్ సమీపంలోని త్రిద హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, క్రీడలు ఆరోగ్యవంతమైన జీవనశైలికి కీలకమని అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, వ్యూహాత్మక ఆలోచన వంటి గుణాలు క్రీడల ద్వారా అభివృద్ధి చెందుతాయని వివరించారు. ఆధునిక కాలంలో విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే అవసరమని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి ఏడాది 'ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్' నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులకు ఇది మంచి వేదికగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నగర మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కార్యక్రమ సమన్వయకర్తలు గుజ్జ శ్రీనివాస్, మాద వెంకటరెడ్డి, కార్పొరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాలు ఆహ్లాదకరంగా ఉండే విధంగా నిర్వహించాలి

**కలెక్టర్ చంద్ర శేఖర్**



**నల్గొండ ప్రతినిధి, మార్చి 8 (నినాదం):** పల్లె ప్రకృతి వనాలు శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండే విధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ అన్నారు. ఆదివారం ఆయన నల్లగొండ మండలం, చందనపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులను సందర్శించారు.పల్లె ప్రకృతి వనంలో మంచి పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లు ఇతర ఉపయోగకరమైన మొక్కలను పెంచాలని సూచించారు.గ్రామ ప్రజలు, పిల్లలు విశ్రాంతి తీసుకునేలా ప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డంపింగ్ యార్డ్‌లోనే వేయాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే గ్రామాలు మరింత అందంగా మారుతాయని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం

**కలెక్టర్ ప్రావీణ్య**




**సంగారెడ్డి బ్యూరో, మార్చి 08 (నినాదం):** ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఆదివారం సంగారెడ్డి జనరల్ ఆసుపత్రి లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 12,500 మంది బాలికలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈ బాలికలందరికీ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా " వసంతరావు ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం








**మహిళల ఔనత్యాన్ని కొనియాడిన వక్తలు**

**వికారాబాద్, మార్చి 8(నినాదం ):** మహిళల హక్కులకోసం పోరాడి సాధించుకున్న శుభదినాన్ని మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్న తరుణంలో ఆదివారం జిల్లా లో పట్టణాలలో, మండల స్థాయిలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళల ఔనాత్యాన్ని వేనోళ్ళ కీర్తించారు. అమ్మల కన్న మూలపుటమ్మ వని, సృష్టికి మూలమని, ఓర్పుకు, నేర్పుకు ప్రతీకలని, వివిధ పాత్రలతో పురుషులకు సేవకులని తదితర బిరుదులతో మహిళల స్థానాన్ని కొనియాడారు. అనాదిగా శ్రమ దోపిడికి గురకతున్నది గృహిణిలని వారి శ్రమకు గుర్తింపు లేదని కూడా కొందరు నినదించారు. అన్ని రంగాల్లో రానిస్తూనే సహజత్వాన్ని కూడా కొనసాగిస్తున్న మహిళలలు మహారాణులని కీర్తించారు. వికారాబాద్ జిల్లా కేంద్రం పాత ఐసిడిఎస్ ఆవరణలో లో అంతర్జాతీయ దినోత్సవాన్ని పీ ఓ డబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు ఏ ప్రభావతి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వై గీత మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడి ఆధ్వర్యంలోని ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వాన ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై తన పాసిస్టు దాడిని తీవ్రతరం చేయడమే కాకుండా కనీసం శ్రమ మీద ఆధారపడి జీవించలేని పరిస్థితికి ప్రజలను నెట్టివేస్తుందని,అందులో భాగమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు పూనుకున్నదని ఆ నేపథ్యంలోనే ముందుకు వచ్చిన విబి జీరాంజీ పథకమని, ఈ పథకం అమలు మూలంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గ్రామీణ పేదలు,శ్రామిక మహిళలు ఉపాధిని కోల్పోతారని ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, మహిళలు ముందుకు రావాలని కోరారు. నేడు మహిళల రక్షణ కోసమని చెప్పబడుతున్న నిర్భయ, అభయ,దిశ తదితర ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై, పసిపిల్లలపై, వృద్ధులపై,ఉద్యోగులపై, చివరికి ప్రాణాపాయం నుంచి కాపాడే మహిళా డాక్టర్ల పై గ్యాంగ్ రేప్ లు, మర్డర్ లు జరుగుతుంటే పాలకులకు ఎంత మాత్రం సిగ్గనిపించడంలేదని విమర్శించారు. కులం పేరుతో దళితులను హత్యలు చేస్తున్నారని, బడిలో, గుడిలో దళితులకు స్థానం లేదని పసిపిల్లలను నెలకేసి కొట్టి చంపడం అనాగరిక కాలంలో కూడా జరిగి ఉండదని,అగ్రవర్ణాలు పరువు హత్యలకు పాల్పడుతుంటే నివారణ చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

మత మూఢత్వం మనిషిలో ప్రవేశిస్తే మానవత్వమనేదే ఉండదని,మనిషి అన్నీ మరిచిపోయి అనాగరికుడుగా మారుతాడని,మానవత్వమే లేకుంటే మనిషి మనుగడ కష్టమని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలోకి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ అనన్య, సీ ఐ భీం కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం పీ ఓ డబ్ల్యూ జిల్లా నాయకురాలు పద్మమ్మ, సరిత, లక్ష్మి, సునీత, ముని, ఎం ఆర్ పి ఎస్ నాయకురాలు పుష్పలత మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## సీక్రెట్‌గా ప్రియురాలితో.. ఎంగేజ్‌మెంట్



టాలీవుడ్‌లో ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. మొన్నటికి మొన్న విజయ్ దేవరకొండ – రష్మిక మందన్న సీక్రెట్‌గా పెళ్లి చేసుకుని అందరికీ షాకివ్వగా, ఆ తర్వాత అల్లు శిరీష్ తన ప్రియురాలిని పెళ్లి చేసుకుని ఒక ఇంటివాడయ్యాడు. ఇప్పుడు ఇదే బాటలో మరో యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కూడా పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమయ్యాడు. గత మూడు రోజులుగా వినిపిస్తున్న వార్తలను నిజం చేస్తూ, నేడు మార్చి 8న హైదరాబాద్‌లో శ్రీనివాస్ నిశ్చితార్థం సీక్రెట్‌గా జరిగింది. బెల్లంకొండ శ్రీనివాస్ మనసు దోచుకున్న ఆ అమ్మాయి పేరు కావ్య రెడ్డి. ఈమెకు సినీ ఇండస్ట్రీతో ఎలాంటి సంబంధం లేదు. కావ్య ఒక ప్రతిష్టాత్మకమైన కుటుంబం నుండి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమె తాతగారు జడ్జిగా పని చేయగా, తండ్రి ప్రముఖ లాయర్ అని సమాచారం. వీరిద్దరి నిశ్చితార్థం కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య చాలా సింపుల్‌గా జరిగింది. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో లీక్ అయి నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఒకవైపు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నా, మరోవైపు నెటిజన్ల మధ్య రకరకాల చర్చలు నడుస్తున్నాయి. అంతా సవ్యంగా ఉన్నప్పుడు ఇంత సీక్రెట్‌గా ఎంగేజ్‌మెంట్ చేసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని కొందరు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై బెల్లంకొండ ఫ్యామిలీ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. పెళ్లి డేట్‌ను గ్రాండ్‌గా అనౌన్స్ చేస్తారా లేక పెళ్లి కూడా ఇలాగే సీక్రెట్‌గా కానిచ్చేస్తారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా బెల్లంకొండ శ్రీనివాస్ ఒక ఇంటివాడు కాబోతుండటంతో అటు ఫ్యామిలీలోనూ, ఇటు ఇండస్ట్రీలోనూ సందడి మొదలైంది.

## హీరోయిన్ అంటే ఎందుకు అంత చులకన..



బాలీవుడ్ బ్యూటీ యామి గౌతమ్ షూటింగ్ సమయాలపై తాజాగా తీవ్రస్థాయిలో కామెంట్స్ చేసింది. ఈమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. యామి గౌతమ్ మాట్లాడుతూ... సినిమా షూటింగ్ అనేది ఒక పక్కా ప్రణాళిక ప్రకారం జరగాలి, అందరికీ ఉన్నట్లే మాకు కూడా ఒక ఫ్యామిలీ, పర్సనల్ లైఫ్ ఉంటుంది. చాలా సంవత్సరాల నుండే హీరోలు కేవలం రోజుకి ఎనిమిది గంటలు మాత్రమే షూటింగ్ చేస్తారు. అలాగే వారంలో ఐదు రోజులు మాత్రమే షూటింగ్లో పాల్గొంటారు. మిగతా రెండు రోజులు వారు తమ కుటుంబానికి, వ్యక్తిగత జీవితానికి కేటాయిస్తారు. ఇది దర్శక, నిర్మాతల మధ్య ఉండే అవగాహన. ఇదే విషయాన్ని హీరోయిన్లు అడిగితే మాత్రం దాన్ని తప్పుపడుతున్నారు. హీరోల మాదిరి వారికి పర్సనల్ జీవితం ఉండదా? వారు కూడా రోజుకు 8 గంటల పాటు షూటింగ్ చేసి, వారంలో ఐదు రోజులు షూటింగ్లో పాల్గొని మిగతా రెండు రోజులు కుటుంబంతో గడపాలి అనుకుంటారు కదా? వారికి, వీరికి ఉన్న తేడా ఏమిటి? అని ప్రశ్నించింది. ఏ రంగంలో ఉన్న మహిళలకైనా సరే ఎలాంటి బాధ్యతలు ఉంటాయో మాకు కూడా అవే బాధ్యతలు ఉంటాయి. మాకు కూడా ఫ్యామిలీతో గడపాలని ఉంటుంది, అవుట్ డోర్ షూటింగ్స్, పర్మిషన్స్ వీటన్నింటి మధ్య అనుకున్నది అనుకున్నట్లు జరగకపోవచ్చు, కానీ టైమ్ సెన్స్ అనేది ఎంతో ముఖ్యం అని ఈ ముద్దుగుమ్మ కామెంట్స్ చేసింది. తాజాగా ఈ బాలీవుడ్ యంగ్ బ్యూటీ చేసిన ఈ కామెంట్స్ పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి.

## బెంగళూరులో ఎన్టీఆర్ ఫ్యాన్స్ రచ్చ రచ్చ..

**తృటిలో తప్పిన భారీ ప్రమాదం**



ప్రముఖ నటుడు, జూనియర్ ఎన్టీఆర్‌కు కర్ణాటకలో ఉన్న క్రేజ్ మరోసారి రుజువైంది. బెంగళూరులోని ఓ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి (కిమ్స్) ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తారక్‌కు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. అయితే, ఎన్టీఆర్‌ను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తోపులాట జరిగి ఎస్కలేటర్ అద్దాలు పగిలిపోవడంతో తృటిలో ఓ భారీ ప్రమాదం తప్పింది.

**'సీఎం.. సీఎం' అంటూ దద్దరిల్లిన బెంగళూరు**

చాలా రోజుల తర్వాత ఎన్టీఆర్ పబ్లిక్ వేదికపైకి రావడంతో ఆయనను కళ్లారా చూసేందుకు కర్ణాటక నలుమూలల నుంచి అభిమానులు తరలి వచ్చారు. బెంగళూరు ఎయిర్‌పోర్ట్ నుంచి ఆసుపత్రి వరకు దారిపొడవునా ఎక్కడ చూసినా తారక్ ఫ్యాన్సే కనిపించారు. తారక్ కారు దిగగానే ఒక్కసారిగా 'సీఎం.. సీఎం..' అంటూ నినాదాలతో హోరెత్తించారు. భారీ ఎత్తున ఫ్లెక్సీలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్టీఆర్ అభిమానుల తాకిడితో బెంగళూరు రోడ్లు కిక్కిరిసిపోయాయి. మహాదేవపుర, ఎలక్ట్రానిక్ సిటీ వైపు వెళ్లే ప్రధాన రహదారులన్నీ పూర్తిగా స్తంభించిపోయాయి. సుమారు 5 కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసుల అంచనాలకు మించి జనం రావడంతో సిగ్నల్స్ వద్ద పరిస్థితి అదుపు తప్పింది. దీంతో వెంటనే అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు అదనపు బలగాలతో రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

**పగిలిన ఎస్కలేటర్ అద్దాలు..**

ఆసుపత్రి ప్రారంభోత్సవం కోసం లోపలికి వెళ్లిన ఎన్టీఆర్‌ను అభిమానులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. తారక్ వద్దకు వెళ్లేందుకు జనం ఎగబడటంతో తీవ్ర స్థాయిలో తోపులాట జరిగింది. ఈ క్రమంలో కిమ్స్ ఆసుపత్రిలోని ఎస్కలేటర్ అద్దాలు పగిలిపోయాయి. తొక్కిసలాట వాతావరణం నెలకొనడంతో పలువురు అభిమానులు కిందపడిపోయారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి తీవ్ర గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది.

## మంచు లక్ష్మి గ్యాంగ్ రెడీ..

**'లేచింది మహిళా లోకం' ట్రైలర్ డేట్ ఫిక్స్**

టాలీవుడ్‌లో విలక్షణ నటనకు కేరాఫ్ అడ్రస్ మోహన్ బాబు తనయ, మల్టీ టాలెంటెడ్ మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్న సరికొత్త చిత్రం 'లేచింది మహిళా లోకం'. పేరుకు తగ్గట్టుగానే ఈ సినిమాలో టాలీవుడ్‌లోని క్రేజీ లేడీ గ్యాంగ్ అంతా ఒక్కటై సత్తా చాటేందుకు సిద్ధమైంది. అనన్య నాగళ్ల, హరి తేజ, శ్రద్ధా దాస్, హేమ సోషల్ మీడియా సెన్సేషన్ సుప్రిత వంటి పవర్‌ఫుల్ యాక్టర్స్ ఈ మూవీలో భాగం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ చిత్ర బృందం ప్రేక్షకులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాకి సంబంధించిన అఫీషియల్ ట్రైలర్ విడుదల తేదీని అనౌన్స్ చేస్తూ ఒక స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. మార్చి 9న ఉదయం 11:07 గంటలకు ఈ ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ చూస్తుంటే, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు తిరగబడితే ఎలా ఉంటుందనే ఇంట్రెస్టింగ్ పాయింట్‌తో దర్శకుడు అర్జున్ ఈ సినిమాను తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. హిమ రాజశేఖర్, సీతమహి, నిరోషి నవీన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రతిభావంతులైన నటీమణులు అందరూ కలిసి ఒకే స్క్రీన్‌పై కనిపిస్తుండటంతో, ఇది ఒక కంప్లీట్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోందని నెటిజన్లు. ముఖ్యంగా మంచు లక్ష్మి మార్క్ పవర్‌ఫుల్ డైలాగ్స్ ఈ సినిమాకు హైలైట్ కానున్నాయని టాక్.




## మహిళలను గౌరవించేలా.. నా కుమారులను పెంచుతా : ఎన్టీఆర్



మహిళలను గౌరవించేలా తన ఇద్దరు కుమారులను పెంచుతానని జూనియర్ ఎన్టీఆర్ అన్నారు. బెంగళూరులో జరిగిన ఓ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలను ఎలా గౌరవించాలో పదేపదే చెప్పడం తనకు నచ్చదన్నారు. ప్రతి పురుషుడు పుట్టుకతోనే ఆ సంస్కారంతో ఉండాలన్నారు. మహిళలను గౌరవిస్తూ పెరిగేలా తన ఇద్దరు కుమారుల బాధ్యతను తాను తీసుకుంటానని జూనియర్ ఎన్టీఆర్ తెలిపారు.

**సీఎం సీఎం అంటూ అభిమానుల కేరింతలు**

అయితే ఈ సందర్భంగా సీఎం సీఎం అంటూ అభిమానులు కేరింతలు కొట్టారు. 25 ఏళ్ల తర్వాత ఎన్టీఆర్ ఏమిటనే ప్రశ్న స్థానికంగా వినిపించింది. ఇందుకు 67 అంటూ జూ.ఎన్టీఆర్ సమాధానం ఇచ్చారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787